

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

నేడు వేమూరు, రేపల్లెలో
**చంద్రబాబు ప్రజాగళం సభలు**
8

ముస్లింల సంక్షేమం
**టీడీపీతోనే సాధ్యం**
- నిడదవోలులో రంజాన్ వేడుకల్లో టీడీపీ అధినేత చంద్రబాబు
3



అమలాపురం ప్రజాగళంలో పోటెత్తిన ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

## జనం దెబ్బకు జగన్ అబ్బా..!

- తాడేపల్లి కోట బద్దలవ్వాలి
- సిద్ధమంటున్న జగన్‌పై యుద్ధం
- కూటమి గెలుపు లాంఛనమే
- బీసీ తలరాత మార్చేందుకే డిక్లరేషన్
- త్వరలోనే ఎస్సీ, ఎస్టీ, ముస్లిం డిక్లరేషన్
- పోలీస్ సమస్యలకు సంపూర్ణ పరిష్కారం
- చరిష్మావున్న నాయకుడు పవన్ కల్యాణ్
- అంబాజీపేట ప్రజాగళంలో చంద్రబాబు

2

81
### కౌంట్‌డౌన్ కామెంట్రీ



సిద్ధం సభలు అద్భుతమంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో దృశ్యానికీ సంబంధం కనిపించడం లేదు. ప్రపంచంలో తనంత గొప్పవాడు లేదన్నట్టు జగన్ చేస్తున్న పెత్తందారు ప్రసంగాలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు.

పేరుగొప్ప ఊరుదిబ్బ
మేమంతా సిద్ధం!
ఓటమికై తప్పదింక
కూటమితో యుద్ధం!!

అబద్ధాల వర్శిటీకి
జలగన్నే మాస్టరు..
వైసీపీ మోసాలకు
అతను రింగు లీడరు!!

తనదాకా వస్తె కదా
గుండె బరువు తెలిసేది!
అధికారం మారినంక
చివరికదే మిగిలేది!!

పెత్తందారు మాటలేక
పదవులు.. నీ ఇష్టమా!?
ఇచ్చినోళ్లె దించగలరు
అది వాళ్లకు కష్టమా!!

-మహాదేవ

## ప్రజలు ఆలోచించి ఓటేయాలి

వైసీపీ ప్రభుత్వాన్ని దించేయాలని భువనేశ్వరి పిలుపు

- వైసీపీ పాలనలో అంధకారంలో ప్రజల బతుకులు
- మహిళలకు రక్షణ లేదు, యువత భవిష్యత్ సర్వనాశనం
- రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమించిన చంద్రబాబు
- ప్రజాప్రభుత్వ స్థాపనే కూటమి లక్ష్యం

- వివరాలు 5 పేజీలో..



టీడీపీలో చేరిన
**జగన్ సన్నిహితుడు**
- నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిక
6

దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన
## దార్శనికుడు మోదీ




కోయంబత్తూరు ఎన్నికల ప్రచారసభలో యువనేత నారా లోకేష్

- వివరాలు 9 పేజీలో..

ఈద్గాలో లోకేష్
**రంజాన్ ప్రార్థనలు**
- ముస్లిం సోదరులకు యువనేత శుభాకాంక్షలు
6

సీఎం, డీజీపీ అసమర్థత వల్లే
**పోలీసులకు ఈ దుస్థితి**
- మండిపడ్డ టీడీపీ నేత వర్ల రామయ్య
10

నిషేధిస్తామని చెప్పి మద్యంపైనే
**లక్ష కోట్లు దోచేశారు**
- ధ్వజమెత్తిన కూటమి నేతలు బొండా, లంకా, గాదె
11

పులివెందుల అసెంబ్లీపై
**ప్రత్యేక దృష్టి పెట్టాలి**
- కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల లేఖ
10



## జగన్ అంటే

- చెప్పేదొకటి.. చేసేదొకటి
- పేదోడ్ని అంటాడు... అన్నక్యాంటీన్లు రద్దు చేశాడు
- నా ఎస్సీ అంటూనే 27 పథకాలు రద్దు చేశాడు
- నా బీసీ అంటూ స్థానిక సంస్థల్లో 17వేల పదవులు రద్దు చేశాడు
- నా మైనారిటీ అంటూనే రంజాన్ తోఫా రద్దు చేశాడు
- తన దుష్ట లక్షణాలను ఎదుటి వాళ్లకు అంటగట్టి.. చెప్పిన అబద్ధమే వందసార్లు చెబుతాడు.

- గురజాల

వైసీపీకి కొమ్ముకాస్తే
**మూల్యం చెల్లించుకుంటారు**
- అధికారులకు దేవినేని హెచ్చరిక
- వివరాలు 10 పేజీలో..

ఆపద్ధర్మ ప్రభుత్వ
**రెవెన్యూ ఖర్చులను ఈసీ పర్యవేక్షించాలి**
- నీలాయపాలెం విజయకుమార్ డిమాండ్
- వివరాలు 12 పేజీలో..

చైతన్యరథం





## జనం దెబ్బకు

# జగన్ అబ్బా..!

- తాడేపల్లి కోట బద్దలవ్వాలి
- సిద్ధమంటున్న జగన్‌పై యుద్ధం
- కూటమి గెలుపు లాంఛనమే
- బీసీ తలరాత మార్చేందుకే డిక్లరేషన్
- త్వరలోనే ఎస్సీ, ఎస్టీ, ముస్లిం డిక్లరేషన్
- పోలీస్ సమస్యలకు సంపూర్ణ పరిష్కారం
- చరిష్మావున్న నాయకుడు పవన్ కల్యాణ్
- అంబాజీపేట ప్రజాగళంలో చంద్రబాబు



అంబాజీపేట, పి.గన్నవరం (చైతన్యరథం): సిద్ధం సిద్ధం అంటూ గావుకేకలు పెడుతున్న వైఎస్ జగన్‌కు సరైన యుద్ధం ఇద్దామని, ప్రజాగళానికి పోటెత్తుతున్న జనంకొట్టే దెబ్బకు తాడేపల్లి కోట బద్దలు కావడం ఖాయమని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ ఎక్కడికక్కడ ప్రజల ఉత్సాహం, కసి చూస్తుంటే ఎన్డీయే కూటమి గెలుపు లాంఛనమేనని తేలిపోయిందన్నారు. ప్రజా స్పందన ప్రభుత్వ వ్యతిరేకతకు అద్దం పడుతోందని, ఆడబిడ్డలు, వీరవనితలు పోలింగ్ ఎప్పుడా? అని ఎదురుచూస్తున్నారన్నారు. 'ఒక్క చాన్స్ ఇచ్చినందుకు జగన్‌రెడ్డి ఏం చేశాడో చూశారుగా. ఐదేళ్ల జగన్‌రెడ్డి అరాచక పాలనతో ఇబ్బందులుపడ్డ మీలో భరోసా నింపేందుకే నేనూ, పవన్‌కల్యాణ్ కలిసి వచ్చాము. జగన్‌రెడ్డికి మర్చిపోలేని యుద్ధం ఇవ్వబోతున్నాం. దానికి మీరు సిద్ధమా తమ్ముళ్లూ' అంటూ చంద్రబాబు ఉత్సాహపర్చారు.

### బీసీ తలరాత మార్చేందుకే డిక్లరేషన్

వెనుకబడిన వర్గాల తలరాతలు మార్చేందుకే డిక్లరేషన్ తెచ్చామని, 50ఏళ్లకే బీసీలకు పెన్షన్ ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సబ్‌ప్లాన్ కింద ఏడాదికి రూ.30 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు పెట్టి బీసీలను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో 34 రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడతామన్నారు. చట్టబద్ధంగా కులగణన చేస్తామని, బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి రూ.5వేల కోట్లు ఖర్చు పెడతామని, చంద్రన్న బీమాను రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇస్తూ, బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు ప్రకటించారు.

### కాపులకు న్యాయం చేస్తాం

కాపుల్లోనూ పేదలున్నారని, వారి కోసం ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. కాపుల కోసం ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెడతానని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి కనీసం 10 కోట్లైనా ఖర్చు పెట్టాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి తమాషా ఆడుతున్నాడు. తనను విమర్శించే వారిపై ఆయా కులాల వారి చేత బూతులు తిట్టించడం దుర్మార్గం కాదా? మీరు కొట్టే దెబ్బ జగన్‌రెడ్డికి అదిరిపోవాలి. భవిష్యత్‌లో ఇంట్లోనుంచి బయటకు రాకుండా చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### సామాజిక న్యాయమే అజెండా

కోనసీమకు వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి అని గుర్తు చేసుకుంటూ, సాధారణ కుటుంబంలో పుట్టి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై పదవికి వన్నె తెచ్చారని కీర్తించారు. ప్రజల గుండెల్లో బాలయోగి శాశ్వతంగా ఉంటారన్నారు. 'నేడు జ్యోతీరావు పూలె జయంతి. మొన్ననే జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకున్నాం. అంబేద్కర్ జయంతి జరుపుకోబోతున్నాం. ముగ్గురి నాయకులు సాక్షిగా బడుగులను ఆదుకుంటామని హామీ ఇస్తున్నాం. భవిష్యత్ లో మాదిగలకు ఎమ్మెల్సీ ఇస్తాం. సామాజిక న్యాయం చేస్తాం. జగన్‌రెడ్డి అరాచక పాలనతో జరిగిన సంక్షోభానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైంది' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



### అధికారంలోకి రాగానే పోలీసు సమస్యలు పరిష్కరిస్తాం

జగన్ ఏలుబడిలో ప్రభుత్వోద్యోగులకు భద్రత లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. పోలీసులకు బకాయిపడ్డ నిధులను ప్రభుత్వం ఇవ్వలదని దుయ్యబట్టారు. 'విశాఖలో ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ శంకర్రావు ఆర్థిక ఇబ్బందులతో చనిపోయాడు. కానిస్టేబుల్ శంకర్రావు కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా. రాష్ట్రంలో పోలీసు సిబ్బందిపై ఒత్తిళ్లు ఉన్నమాట వాస్తవమే. పగలు, రాత్రి తేడా లేకుండా శాంతిభద్రతలు కాపడే పోలీసులు ఆర్థిక పరిస్థితులను, ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి. కానిస్టేబుళ్ల విషయంలో లీవ్ బకాయిలు ఎన్నో నెలలుగా ప్రభుత్వం బకాయిపడింది. పోలీసులకు టీఏ, డీఏలు కూడా చెల్లించడం లేదు. టీడీపీ- జనసేన- బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీసు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం' అని బాబు హామీ ఇచ్చారు.

### ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించారు

జగన్‌రెడ్డి విధ్వంస పాలనలో ప్రజలు ఎంతో నష్టపోయారని, నాతో సహా అందరూ బాధితులేనని చంద్రబాబు అన్నారు. తెదేపా ప్రభుత్వం 2014-19 మధ్య కరెంటు చార్జీలు పెంచలేదని అంటూనే, ఐదేళ్లలో కరెంటు చార్జీల మోతతో జగన్, పజల నడ్డివిరిచాడన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెంచి పేదల పొట్ట గొట్టాడని దుయ్యబట్టారు. 'ఆర్టీసీ చార్జీలు పెంచాడు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. మంచినీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇచ్చే గొప్పతనం, మంచితనం కోనసీమ వాసులది. కోనసీమలో ఇంటర్ నెట్ బంద్ చేశాడా లేదా? మీరేమైనా దుర్మార్గులా? ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిన వ్యక్తి జగన్. నాశిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్న దుర్మార్గుడు. మద్యంతో కోట్ల రూపాయిలు తాడేపల్లి ప్యాలెస్‌కు చేర్చాడు' అని తీవ్రస్వరంతో విమర్శించారు.

### చరిష్మావున్న నాయకుడు పవన్

2014లో పోటీ చేయకుండా ఎన్డీయేకి సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్. సమాజం బాగుండాలనే కోరుకునే చరిష్మావున్న నాయకుడు. 2024లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాం. మాముందు నిలబడే దమ్ము జగన్‌రెడ్డికి ఉందా? జగన్‌రెడ్డి దెబ్బకు అన్ని రంగాలు భ్రష్టుపట్టాయి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే మేము జతకట్టాం. దుర్మార్గుడి నుంచి ప్రజలను కాపాడుకునేందుకే కలిశాం. మూడు జెండాలు వేరైనా.. అజెండా ఒకటే. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయ్

గోదావరి జిల్లాల్లో స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దెబ్బతిన్న కొబ్బరి పంటకు పూర్వ వైభవం తెస్తామని, వరికి గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఏ రైతుకూ అన్యాయం జరక్కుండా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'సూపర్ సిక్స్‌ని మీ ముందుకు తెచ్చాం. పవన్ క్యలాణ్ మరో 4 పాయింట్లు చెప్పారు. మొత్తం 10 పాయింట్లతో మీకు ఆర్థిక భరోసాకల్పిస్తాం.యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలిస్తాం. పేదలకు పింఛను రూ.4 వేలు ఇంటికే పంపుతాం. వికలాంగులకు రూ.6 వేలు ఇస్తాం. వాలంటీర్లకు జీతం రూ.10 వేలు అందిస్తాం. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు త్వరలో డిక్లరేషన్ తెస్తాం. జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేస్తాం. ఈసారి వన్ వే ఎన్నికలే. హలో ఏపీ, బై బై జగన్' అంటూ చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు.

# పూలే ఆశయాలకు అనుగుణంగా పాలన

**- జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళులు**

అమరావతి(చైతన్యరథం): ఆధునిక సమాజంలో 'కుల నిర్మూలన' ఉద్యమాలకు బీజం నాటిన తొలితరం సామాజిక సంస్కర్త జ్యోతిరావ్ పూలే అని టీడీపీ అధినేత చంద్రబాబు కొనియాడారు. సమసమాజ స్థాపనకు స్ఫూర్తిప్రదాత, మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా గురువారం ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించారు. ఆ మహాశయుని స్ఫూర్తితోనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లోనూ, అధికారంలోనూ ప్రాధాన్యం కల్పించి, బీసీల పార్టీగా తెలుగుదేశం పేరుగాంచిందన్నారు. వెనుకబడిన వర్గాలకు ఉపప్రణాళిక తెచ్చిన ఘనత తెలుగుదేశానిదే అని చెప్పుకోగలుగుతున్నామంటే... అందుకు ప్రేరణ పొందింది కూడా పూలే ఆశయాల నుంచేనని చెప్పారు.



జ్యోతిరావ్ పూలే స్ఫూర్తితోనే బీసీలకు మరిన్ని హామీలు ఇచ్చాము. మేము అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే నెలకు రూ.4,000ల పింఛన్ ఇస్తాం...1 లక్ష 50 వేల కోట్ల రూపాయలతో బీసీ సబ్‌ప్లాన్ అమలు చేస్తాం... బీసీల స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం... వృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా రూ.5 వేల కోట్ల విలువ చేసే పరికరాలను అందిస్తాం... చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి, పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచుతాం .. పెళ్లి కానుక రూ.1 లక్షకు పెంచుతాం... స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తాం... చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం... బీసీలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తాం.... బీసీల కోసం ఇంకా ఎన్నో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పూలే ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తామని చంద్రబాబు తెలిపారు.



# సామాజిక సంస్కర్త పూలే

**- నివాళులర్పించిన లోకేష్**

అమరావతి(చైతన్యరథం): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం ఆయనకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పించారు. కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసిన బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే అని లోకేష్ కొనియాడారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి లోకేష్ నివాళులర్పించారు.

## ఓటమి భయంతోనే
# వైసీపీ హింసా రాజకీయాలు

- *ఒంగోలు ఘటనపై మండిపడ్డ చంద్రబాబు*
- *టీడీపీ నేత మోహన్ రావుపై వైసీపీ గూండాల దాడికి ఖండన*

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ హింసా రాజకీయాలు చేస్తోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రౌడీయిజం చేయకపోతే పూటగడవదన్నట్లు గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులో ప్రభుత్వం ఇచ్చే పారితోషికం తీసుకుంటూ పార్టీ ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్ ను ప్రశ్నించిన ప్రభావతి కుటుంబాన్ని వైసీపీ రౌడీమూక చంపేస్తామని బెదిరించిందని, ఆ కుటుంబానికి అండగా నిలిచిన టీడీపీ నేత మోహన్‌రావుపై మూకుమ్మడిగా దాడి చేశారని మండి పడ్డారు. గాయపడిన మోహన్ రావు ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా అక్కడా బీభత్సం సృష్టించి ఆసుపత్రిని ధ్వంసం చేశారన్నారు. వైసీపీ దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించారు. దాడి సమయంలో పోలీ సులు ఘటనా స్థలంలో ఉన్నప్పటికీ అడ్డుకునే ప్రయత్నం చేయక పోవడం పోలీసు అధికారుల వైఖరి ఏంటో తెలియజేస్తోంద న్నారు. దాడికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డే కారణమని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శాంతి భద్రతలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వైసీపీ అరాచకాలపై, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న కొందరు పోలీసుల అధికారులపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాల న్నారు. మోహన్ రావుపై దాడి చేసిన రౌడీలపై ప్రకాశం జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## బాలినేని గ్యాంగ్‌పై
# కేసు నమోదు చేయాలి

**- వైసీపీని ఓటమి భయం వెంటాడుతోందన్న లోకేష్**



అమరావతి(చైతన్యరథం): వైసీపీని దారుణ పరాజయ భయం వెంటాడుతోందని టీడీపీ యువనేత నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ఈ భయంతోనే వైసీపీ నేతలు ఓ వైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. వైసీపీ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులైన వాలంటీర్ల ఎన్నికల ప్రచారాన్ని నిలదీసిన టీడీపీ అభిమానులపై దాడికి దిగడం దుర్మార్గమని అన్నారు. సమతానగర్ కాలనీ వాసులపై బాలినేని గ్యాంగ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. అక్రమాలను నిలదీస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే రోడ్డుపై నిలబెడతామన్నారు. సమాధానం చెప్పే దమ్ములేని పిరికిపందలే మహిళలు అని కూడా చూడకుండా ఇలా దాడులకు తెగబడతారని విమర్శించారు. ఎన్నికల అధికారులు బాలినేని గ్యాంగ్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ శ్రేణులపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని కోరారు.

# ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- జగన్ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగాయి
- రాజకీయ లబ్ధి కోసం వైసీపీ మత విద్వేషాలు రెచ్చగొడుతోంది
- ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకం కింద రూ.లక్ష ఆర్థిక సాయం
- నిడదవోలులో రంజాన్ వేడుకల్లో టీడీపీ అధినేత చంద్రబాబు



నిడదవోలు(చైతన్యరథం): ముస్లిం మైనార్టీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో గురువారం రంజాన్ వేడుకల్లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. పేదలకు దానాలు చేస్తే మోక్షం లభిస్తుందని రంజాన్ సారాంశం చెబుతోంది. రంజాన్ మాసం అంతా కఠోర శ్రమతో ఉపవాస దీక్షలు చేశారు. ధర్మాన్ని కాపాడాలని అల్లాను నెలంతా ప్రార్థించారు. మీ ప్రార్థనల వల్ల రాష్ట్రానికి దేశానికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

### మైనార్టీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

ఏ పార్టీ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసిందో ఆలోచించాలి. టీడీపీ హయాంలో ప్రత్యేకంగా మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండవ అధికార భాషగా చేశాం. కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేసింది టీడీపీనే. 2 ఉర్దూ వర్సిటీలుంటే రెండూ టీడీపీనే ఏర్పాటు చేసింది. హైదరాబాద్లో హజ్ హౌస్ కట్టి మక్కా యాత్రకు ప్రత్యేక విమానాలు వేయించాం. కడప, విజయవాడలో హజ్ హౌస్ లు కట్టించాం. యాత్రకు వెళ్లేందుకు ఆర్థిక సాయం అందించాం.

పేద ముస్లింలను ఆదుకునేందుకు రంజాన్ తోఫాతో పాటు సంక్రాంతి కానుకలు కూడా ఇచ్చాం. పెళ్లిళ్ల కోసం దుల్హన్ పథకం కింద రూ.50 వేలు చొప్పున ఇచ్చాం. దుల్హన్ పథకం కింద రూ.1 లక్షా ఇస్తానని చెప్పిన జగన్ ఇవ్వకుండా మోసం చేశారు. టీడీపీ అధికారం లోకి రాగానే దుల్హన్ పథకం కింద ఈసారి రూ.లక్ష చొప్పున అందిస్తాం.

నా మైనార్టీలం టున్న జగన్ వారికి చేసిందేంటి? టీడీపీ హయాంలో దుకాణ్ మకాన్ వంటి పథకాలతో పాటు మౌజమ్, ఇమామ్‌లకు దేశంలోనే మొదటి సారిగా వేతనాలిచ్చాం. జగన్ పాలనలో నేడు ఆ వేతనాలు కూడ అందటం లేదు. టీడీపీ హయాంలో కడపలో హజ్‌హౌస్ నిర్మాణం ప్రారంభించి 90 శాతం పూర్తిచేస్తే వీళ్లు 10 శాతం పూర్తిచేయలేకపోయారు. ఇదేనా వైసీపీకి మైనార్టీలపై ఉన్న ప్రేమ? విదేశీ విద్య కింద రూ.15 లక్షలు చొప్పున అందించాం. ప్రపంచంలో ఏ వర్సిటీలో చదువుతున్నా ఆర్థిక సాయం అందించాం. మైనార్టీలకు ఆర్థిక సాయం కోసం సబ్ ప్లాన్ తీసుకొచ్చామని చంద్రబాబు తెలిపారు.

### వైసీపీ పాలనలో మైనార్టీలపై దాడులు

వైసీపీ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయి. వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడింది. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. నిడదవోలు గ్రామానికి చెందిన మైనార్టీ వ్యక్తి మలేషియాలో చనిపోతే.. ఆ మృత దేహాన్ని తీసుకురాలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. టీడీపీ ఎన్ ఆర్ఐ విభాగం మృతదేహాన్ని తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించింది. వైసీపీ పాలనలో మైనార్టీల ఆస్తులు కొల్లగొట్టారు. రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేకుండా పోయింది. రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. రాష్ట్రం కోసమే మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి.

గతంలో ఎన్డీఏతో రెండుసార్లు పొత్తు పెట్టుకున్నాం. ఏ నాడు మైనార్టీలకు అన్యాయం జరగలేదు. మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందించాం. మతం పేరుతో జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. మీ ఓట్లు కొల్లగొట్టి మీకే తీరని ద్రోహం చేశాడు. ముస్లింల 4 శాతం రిజర్వేషన్ బిల్లు సుప్రీంకోర్టులో ఉన్న సమయంలో న్యాయవాదులను పెట్టి కాపాడాం. భవిష్యత్ లోనూ కాపాడుతాం. సీఏఏ చట్టానికి పార్లమెంట్ లో మద్దతు తెలిపింది వైసీపీ కాదా? వైసీపీ పాలనలో ఒక్క మైనార్టీకైనా న్యాయం జరిగిందా? టీడీపీ అధికారంలోకి వస్తేనే ముస్లింలకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏతో పెట్టుకున్న పొత్తును ప్రజలు ఆశీర్వదించాలని చంద్రబాబు నాయుడు కోరారు.



# మా జోడీ సూపర్‌హిట్



- కూటమికి ఎదురొచ్చి నిలిచేదెవరు?
- రాష్ట్రం కోసమే మూడుపార్టీల పొత్తు
- ఆంధ్రను వైసీపీ నాశనం చేసింది..
- కోనసీమను స్వర్ణసీమ చేసి చూపిస్తాం
- జగన్ కోసం వాలంటీర్లు జాబులు వదులుకోకండి
- అమలాపురం ప్రజాగళంలో చంద్రబాబు
- అధికారులు ఎన్నికల కోడ్ పాటించాలని హితవు

అమలాపురం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయిందని, అరాచక పాలననుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో పవన్ కళ్యాణ్‌తో కలిసి చంద్రబాబు మాట్లాడారు. 'మా జోడి సూపర్ డూపర్ హిట్. మమ్మల్ని తట్టుకుని ఎవరైనా నిలబడగలరా? ప్రశాంత కోనసీమను దుర్మార్గులు మరో పులివెందుల చేయాలనుకుంటున్నారు. నేను చేయనిస్తానా?' అన్నారు. మూడు పార్టీల అజెండా ఒక్కటే. అందాల కోనసీమను బంగారు సీమగా తయారు చేయాలన్నదే మా ఆలోచన అంటూ, ప్రశాంతమైన కోనసీమలో 10 రోజులు ఇంటర్నెట్ కట్ చేసే పరిస్థితి ఎందుకొచ్చింది? దీనికి కారణం వైసీపీ పాలన కాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## రాష్ట్రం కోసమే పొత్తు

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, అవినీతిపరుడు, అహంకారి రాష్ట్రాన్ని నాశనం చేశాడని జగన్‌పై నిప్పులు చెరిగారు. 2014లో ఎన్డీయే ప్రభుత్వ కూటమి ఏర్పాటు చేసి విభజన చట్టంలోని అన్ని హామీలు సాధించాం. ఎయిమ్స్ సహా 11 విద్యా సంస్థలు తీసుకొచ్చాం. కేంద్రం సహకారంతో పోలవరం 72 శాతం పూర్తి చేశాం. అది పూర్తయి ఉంటే నేడు గోదావరి జిల్లాలకు నీళ్లొచ్చేవి. కానీ జగన్ పోలవరాన్ని ఆపేశాడని, 3 ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని దుయ్యబట్టారు. తెదేపా హయాంలో అన్ని విధాలా అభివృద్ధి సాధించిన రాష్ట్రం, జగన్ పాలనతో సర్వనాశనమైందన్నారు. టీడీపీ హయాంలో వ్యవసాయం, ఆక్వా, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ఆరోగ్య సూచిక, విద్యా ప్రమాణాల్లో నెం.1 స్థానంలో ఉన్నాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చామన్నారు. కానీ నేడు ఏ రైతు అయినా ఆనందంగా లేడని, కోనసీమలో సైతం రైతులు క్రాప్ హాలిడే ప్రకటించి అప్పుల పాలయ్యే పరిస్థితి ఉందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లతో యువతలో నైపుణ్యం పెంచుతామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఐటీ టవర్స్ ఏర్పాటు చేసి, కోనసీమను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జగన్ సంక్షేమం గోరంత, ప్రచారం కొండంత అని ఎద్దేవా చేస్తూ, కూటమి ప్రభుత్వం అంతకుమించి సంక్షేమం అందిస్తుందని హామీ ఇచ్చారు. పాలన చేయమని ప్రజలు అధికారం ఇస్తే మాఫియాను నడుపుతూ జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నాడని విరుచుకుపడ్డారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ అన్నీ దోపిడీకి గురయ్యాయన్నారు. భూపరిరక్షణ చట్టమంటూ ప్రజలు భూములు లాగేయడానికీ ప్రణాళిక వేశాడని, చట్టం వస్తే ఎవరి భూములు వారి పేరుమీద ఉండదని చంద్రబాబు హెచ్చరించారు. 99 శాతం మ్యానిఫెస్టో హామీలు అమలు చేశానని అబద్ధాలు చెబుతున్న జగన్, ప్రతిసారి బటన్ నొక్కానని అంటున్నాడు, అందులో జగన్ బొక్కిందెంత? వైసీపీ వాళ్లు దోచిందెంత? అని ప్రశ్నించాల.

## జగన్‌వి దింపుడు కళ్లెం ఆశలు

పవన్ డబ్బుల కోసం రాలేదు. ప్రజల కోసం రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం వచ్చారు. పవన్‌పై, నాపై జగన్ బూతులు తిట్టిస్తున్నారు. ప్రజా గళం ఉత్సాహం తుపాన్‌ను తలపిస్తుందని, ఈ తుపాన్‌లో జగన్ కొట్టుకుపోవడం ఖాయమని చంద్రబాబు అన్నారు. పవన్ మీద అభిమానం అంటే సరిపోదు. పవన్ చెప్పినట్టు మీరంతా కూటమి అభ్యర్థులకు ఓట్లేయాలి. టీడీపీ ఓట్లు జనసేనకు, జనసేన ఓట్లు టీడీపీకి పడవని జగన్ దింపుడు కళ్లెం ఆశతో ఉన్నాడు. అభ్యర్థి ఏ పార్టీ అయినా 3 పార్టీలవారు ఆ అభ్యర్థికే ఓటు వేయాలి. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి. ఓటు చీలడానికి వీలు లేదు, వైసీపీని పాలనను అంతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## వైసీపీ పాలనలో ప్రతి స్కీమ్ స్కాం..

ఇళ్ల పట్టాల పేరుతో అమలాపురంలో 100 ఎకరాలు సేకరించారు. ఎకరాకు రూ.10 లక్షలపైగా స్థానిక మంత్రి, ఆయన అనుచరులు మింగేశారు. మెడికల్ కాలేజీ పేరుతో రైతుల దగ్గర 50 ఎకరాలు సేకరించారు. ప్రభుత్వం రూ.78 లక్షలిస్తే రైతులకు రూ.50లక్షలే చెల్లించారు. మిగతా సొమ్మంతా మంత్రి దోచేశారు. పట్టణ మున్సిపాలిటీ పార్కింగ్ స్థలం కూడా మంత్రి అనుచరులు అద్దెకు తీసుకున్నారు. ఆక్వా చెరువు తవ్వాలంటే కప్పం కట్టాలి. వైసీపీ దోపిడీని ఇక సహించేది లేదన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులకు 1.50 పైసలకే కరెంట్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## సూపర్ - 10

ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలు రూపొందించాం. వాటికి మరో నాలుగు అంశాలు పవన్ కళ్యాణ్ జత చేశారు. సూపర్ 10తో మీ ముందుకొస్తున్నాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు రూ. నెలకు రూ.1500ఇస్తాం.తల్లికి వందనం కింద ఎంత మంది విద్యార్థులున్నా.. ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. యువతకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి. రైతులకు ఏడాదికి రూ. 20 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తాం. ఫించన్ రూ.4 వేలకు పెంచి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే తెచ్చి ఇస్తాం. ఏప్రిల్ నెల నుంచే రూ. 4 వేల ఫించన్ ఇస్తాం. వికలాంగుల ఫించన్ రూ.6 వేలకు పెంచుతామని చంద్రబాబు వివరించారు.

## జగన్ ఉద్యోగం కోసం మీ ఉద్యోగాలు పోగొట్టుకోవద్దు

ఎన్డీయే అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల జీతం రూ.10 వేలకు పెంచుతామని చంద్రబాబు చెప్పారు. జగన్ వారికి రూ.5 వేలిచ్చి ఊడిగం చేయించుకుంటున్నారు. వాలంటీర్లు రాజకీయాలకు దూరంగా ఉండండి. రాజీనామాలు చేసి వైసీపీకి సహకరించొద్దు. రాజీనామాలు చేస్తే మళ్లీ మీ ఉద్యోగం రాదు. జగన్ ఉద్యోగం కోసం మీ ఉద్యోగాలు పొగ్గొట్టుకోవద్దు. వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే అన్నారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తాం

అమలాపురం నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని, కొబ్బరి రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ప్రభుత్వమిచ్చే రూ.24 వేలు పథకం కొనసాగిస్తామన్నారు. ఇసుక మాఫియాతో నష్టపోయిన 40 లక్షల భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని, అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అమలాపురం నుంచి రామచంద్రాపురం, మండపేటను కలుపుతూ కోటిపల్లిపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని, బాలయోగి చిరకాల వాంచ కోటిపల్లి నర్సాపూర్ రైల్వే లైన్ పూర్తి చేస్తామన్నారు. శెట్టిబలిజలకు కళ్యాణ మండపం నిర్మిస్తామని, మాల సమాజం అభివృద్ధికి పాటుపడ్డ పీవీ రావు ఘాట్ నిర్మాణానికి నిధులిస్తామని హామీ ఇచ్చారు. కాపు, అగ్నికుల క్షత్రియ, మిగతా బీసీల కులాలను ఆర్థికంగా పైకి తీసుకొస్తామని హామీనిస్తూ, కూటమికి ఓటేసి గెలిపించేందుకు మూడు పార్టీల మధ్య ఓటు బదిలీ జరగాలని పిలుపునిచ్చారు.

## అధికారులు ఎన్నికల కోడ్ పాటించాలి

ఓటమి భయంతోనే పవన్ పర్యటనలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైజాగ్‌లో ఉన్న పవన్ హెలికాప్టర్ రాకుండా కుట్రపన్నారు. ఖబడార్ జాగ్రత్త. అధికారులంతా ఎన్నికల కోడ్ పాటించాలి. మాకు వర్తించిన రూల్సే జగన్‌కి వర్తించాలి. జగన్ పదవీకాలం అయిపోయింది. సంస్కారం లేని జగన్‌లాంటి వ్యక్తులు సీఎం కుర్చీలో కూర్చోడానికి అనర్హులు. ప్రజలంతా టీడీపీ, జనసే, బీజేపీ కూటమిని ఆశీర్వించాలని చంద్రబాబు కోరారు.

### జైలుకు, బెయిలుకు మధ్య

## జగన్ జీవితం..: పవన్



జగన్ జీవితం జైలుకు.. బెయిలుకు మధ్య ఊగిసలాడుతోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కోనసీమ జిల్లా అమలా పురంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగసభలో తెదేపా అధినేత చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. 'అమలాపురం క్లాక్ టవర్ నుంచి చెబుతున్నా జగన్.. నీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. నిన్ను జైలుకు పంపిస్తాం. నా సినిమాలు ఆపిన రోజే చెప్పా ఎవరు మనల్ని ఆపేదని? మళ్లీ ఈరోజు చెబుతు న్నా కూటమి ప్రభుత్వం రాకుండా ఎవరు ఆపేది?' అని పవన్ కల్యాణ్ ఆవేశంగా ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని హామీఇస్తూ, కోనసీమను కలహాల సీమగా మార్చి కులాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదని పవన్ హెచ్చరించారు. 'జనసేన,జన సైనికులు రాష్ట్ర సంక్షేమం కోసం నిలబడతారు. కూటమి ప్రభుత్వం వస్తుంది. నాయకుల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా. జనసేన నుంచి వెళ్లి పోతే నేనేం చేయలేను' అని పవన్ వ్యాఖ్యానించారు. 'కోనసీమ అందాలు చూపించేలా ప్యాలెస్ ఆన్ వీల్స్ మాదిరి రైలు పరుగెత్తాలని అంటూ, బాలయోగి కుమారుడు హరీష్‌ను పార్లమెంట్‌కు పంపిస్తే రైలు కూత వచ్చేలా పనిచేస్తామని పవన్ అన్నారు. ఈ ప్రాంత వాసుల ఆకాంక్షను ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని పవన్ ధీమా వ్యక్తం చేశారు. వైకాపా పాలన గురించి దళిత సమాజం ఆలోచించాలని, రాష్ట్రంలో 32 వేలమంది ఆడపిల్లలు అదృశ్యమైతే ఈ సీఎం ఒక్కసారీ మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైకాపాకంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని పవన్ భరోసా ఇచ్చారు.

### జనసేన కీలక ప్రకటన

ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయ బావుటాను ఎగురవేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న పవన్ కల్యాణ్ గురువారం కీలక ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారం, ఎన్నికల సమయంలో సమన్వయమే లక్ష్యంగా రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల సమన్వయకర్తలను నియమించారు.

అమలాపురం నియోజక వర్గానికి కొత్తపల్లి సుబ్బారాయుడు, విజయవాడ ఎంపీ నియోజకవర్గానికి అమ్మిశెట్టి వాసు పేర్లను పవన్ ప్రకటించారు. వీరిద్దరూ మిత్రపక్ష పార్టీల విజయం కోసం పర్యటనలు, ప్రచారం చేస్తారని వెల్లడించారు.

చైతన్యరథం

# ప్రజలు ఆలోచించి ఓటేయాలి

## వైసీపీ ప్రభుత్వాన్ని దించేయాలని భువనేశ్వరి పిలుపు

- వైసీపీ పాలనలో అంధకారంలో ప్రజల బతుకులు
- మహిళలకు రక్షణ లేదు, యువత భవిష్యత్ సర్వనాశనం
- రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమించిన చంద్రబాబు
- ప్రజాప్రభుత్వ స్థాపనే కూటమి లక్ష్యం



తెనాలి (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోరారు. తెనాలి నియోజకవర్గం, కొలకలూరు గ్రామంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, గ్రామస్తులతో భువనేశ్వరి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ 5ఏళ్ల పాలనలో రాష్ట్ర పరువు గంగపాలైందన్నారు. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా వైసీపీ నేతలు ఏపీ పరువును మంటగలిపారన్నారు. రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి వైసీపీ నేతలు తమ జేబులను నింపుకున్నారు. మరోసారి వారికి అధికారం వస్తే ఇంక ఏమేమి తాకట్టు పెడతారో చెప్పలేని పరిస్థితి వస్తుందన్నారు.

### యువత భవిష్యత్ సర్వనాశనం

వైసీపీ పాలనలో రాష్ట్ర యువత భవిష్యత్తు సర్వనాశనమైంది. రాష్ట్రానికి ఒక్క కంపెనీని తీసుకురాలేదు...ఒక్క పెట్టుబడికూడా రాలేదు. రాష్ట్ర యువతకు వైసీపీ నాయకులు గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, మహిళలపై అకృత్యాల్లో వైసీపీ ప్రభుత్వం ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలిపింది. మత్తు పదార్థాలకు బానిసలైన యువత, వైసీపీ నాయకులు మహిళలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు.వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని భువనేశ్వరి విమర్శించారు.

### చంద్రబాబు పాలనలో అందరికీ న్యాయం

చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన అనంతరం ఏపీకి ముఖ్య మంత్రిగా సేవలందించిన కాలంలో అవిశ్రాంతంగా పని చేశారు. రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. వివిధ సామాజికవర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేసి అందరికీ న్యాయం చేశారు. కంపెనీలు, పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు 72శాతం పూర్తిచేస్తే...వైసీపీ నాయకులు పోలవరాన్ని గోదావరిలో ముంచి నాశనం చేస్తున్నారు. ఒక్క పని కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదని భువనేశ్వరి తప్పుబట్టారు.

### ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి

చంద్రబాబు తెచ్చిన కంపెనీలను రాష్ట్రం నుండి తరిమేయడం, ప్రాజెక్టులను ధ్వంసం చేయడమే వైసీపీ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది. పోలవరాన్ని పూర్తి చేయకుండా రైతాంగాన్ని, రాష్ట్ర ప్రజలను వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వేధిస్తోంది. ఇలాంటి ప్రజావ్యతి రేక ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓడించాలి. రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి... వైసీపీ ప్రభుత్వాన్ని అంతం చేయాలి. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల జెండాలు వేరైనా...ఈమూడు పార్టీల అజెండా ఒక్కటే... అది ప్రజా ప్రభుత్వ స్థాపన. ప్రజాప్రభుత్వాన్ని స్థాపించే ఆయుధం రాష్ట్ర ప్రజల చేతుల్లోనే ఉంది... ఆ ఆయు ధమే ఓటు... అందుకే రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

### నిజం గెలవాలి
### వినుకొండ, తిరువూరు నియోజకవర్గాల
### షెడ్యూల్...12-04-2024

**ఉదయం 10:00** - వినుకొండ శారదాంబ రెసిడెన్సీ నుండి పర్యటన ప్రారంభం.

**11:05** - వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, రెమిడిచెర్ల గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**సాయంత్రం 5:20** - తిరువూరు నియోజకవర్గం, విసన్నపేటమండలం, కొండపర్వ గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**5:45** - తిరువూరు నియోజకవర్గం, విసన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**6:35** - తిరువూరు నియోజకవర్గం, ఏ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**రాత్రి 7:20** - తిరువూరు నియోజకవర్గం, ఏ కొండూరు నియోజకవర్గం, పోలిశెట్టిపాడు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**7:45** - తిరువూరు నియోజకవర్గం, తిరువూరు రూరల్ మండలం, కాకర్ల గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

**8:20** - తిరువూరు నియోజకవర్గం, తిరువూరు టౌన్, శ్రీరస్తు కన్వెన్షన్ వద్ద రాత్రి బస.

# బాధపడొద్దు.. బాసటగా ఉంటాం

## - రెండు కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ



తెనాలి, వినుకొండ (చైతన్యరథం): కార్యకర్తల కుటుంబాలకు ఇబ్బంది వస్తే ఆదుకునేందుకు ఎంత దూరమైనా వెళతామని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలి, వినుకొండ నియోజకవర్గాల్లో గురువారం భువనేశ్వరి పర్యటించి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. నిజం గెలవాలి తుది విడత పర్యటన గురువారం మొదలు కాగా.. తెనాలి, వినుకొండ నియోజకవర్గాల్లో



రెండు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనను చూసి ఉద్వేగానికి గురైన మృతుల కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌నుండి వచ్చిన భువనేశ్వరికి గన్నవరం విమానాశ్రయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి ఆమె తెనాలి నియోజకవర్గం కొలకలూరు చేరుకుని గత ఏడాది సెప్టెంబర్ 13న మృతి చెందిన దాచేపల్లి శివరామయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తరువాత వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతి చెందిన బోయపాటి మణికంఠ (24) కుటుంబాన్ని పరామర్శించారు.

# ఈద్గాలో లోకేష్ రంజాన్ ప్రార్థనలు





**- ముస్లిం సోదరులకు యువనేత శుభాకాంక్షలు**

మంగళగిరి (చైతన్యరథం): ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని యువనేత నారా లోకేష్ మంగళగిరి అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినాలు. దివ్య ఖురాన్ ఆవిర్భవించింది ఈ మాసంలోనే. మహ్మద్ ప్రవక్త బోధనల ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేది రంజాన్ మాసం.

అల్లా దయతో ఈ ఏడాది రాష్ట్ర ప్రజానీకానికి కష్టాల నుంచి విముక్తి కలగాలని లోకేష్ ఆకాంక్షించారు. అంతకముందు ఒక ప్రకటనలో ముస్లింలకు లోకేష్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బంధుమిత్ర కుటుంబాలతో కలిసి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో చేసిన ప్రార్థనలు, జకాత్, ఫిత్రా దాన ధర్మాలు సమత,మమతను పెంచుతాయన్నారు.







# టీడీపీలో చేరిన జగన్ సన్నిహితుడు

**నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిక**




ఉండవల్లి (చైతన్యరథం): మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న టీడీపీ యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. లోకేష్ నినాదానికి ఆకర్షితులైన వివిధ పార్టీల నేతలు యువ నేత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి జగన్ సన్నిహితుడు, మంగళగిరి రూరల్ మండలం కురగల్లు గ్రామానికి చెందిన ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవ రావు ఆధ్వర్యంలో 10మంది టీడీపీలో చేరారు. గతంలో జగన్‌కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖపట్నం వరకు బసవరావు 2వేల కి.మీ.లు పాదయాత్ర చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్ర బాబు నేతృత్వంలోనే దళితుల అభివృద్ధి సాధ్యమని నమ్మి తాము టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. వీరితో పాటు తాడేపల్లి రూరల్ ఉండవల్లి గ్రామానికి చెందిన లంకా భువన శేషగిరి చరణ్, కే.ఫణిశర్మ ఆధ్వర్యంలో 20మంది పార్టీలో చేరారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎస్సీల కోసం గత టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్ అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో 188 దళితులను ఊచకోత కోశారన్నారు. దళితులను చంపిన డోర్ డెలివరీ చేసిన అనంతబాబు లాంటి వారిని జగన్ పక్కనబెట్టుకుంటున్నారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో మూల దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దళితులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో దళితులకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం స్వయం ఉపాధి రుణాలు అందజేస్తామని లోకేష్ పేర్కొన్నారు.




















గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కోయంబత్తూరు చేరుకున్న నారా లోకేష్‌కు కోయంబత్తూరు విమానాశ్రయంలో స్థానిక బీజేపీ నేతలు, కోయంబత్తూరులో స్థిరపడిన తెలుగువారు, టీడీపీ అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రజాస్వామ్యం గెలవాలి... రాక్షస పాలన పోవాలి

## - వినుకొండ పర్యటనలో భువనేశ్వరి వ్యాఖ్య

వినుకొండ(చైతన్యరథం): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాక్షస పాలన ఓడాలి...ప్రజాస్వామ్యం గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కుతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలకాలని భువనేశ్వరి అన్నారు. వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామంలో గురువారం నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో పర్యటించారు. పార్టీ కార్యకర్త బోయపాటి మణికంఠ కుటుంబాన్ని పరామర్శించారు. నిజం గెలవాలి కార్యక్రమం చేస్తున్న తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వేలాదిమంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో భువనేశ్వరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వేసే ఓటుపై రాష్ట్ర భవిష్యత్తు...భావితరాల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. వైసీపీ పాలనలో మహిళలకు భద్రత లేదు. గత ఐదేళ్లుగా మహిళలపై అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలకు రక్షణ కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలపై అకృత్యాలకు పాల్పడాలంటే నిందితులు భయపడే వారు. కొంతమంది నిందితులు శిక్షలకు భయపడి ఆత్మహత్యలు చేసుకునేవారు. వైసీపీ దుర్మార్గాలను నిల దీసిన టీడీపీ కార్యకర్తలు, నాయకులను వైసీపీ గూండా లు దారుణంగా హత్య చేశారు, మరికొన్ని ప్రాంతాల్లో దాడులు చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నా డనే కోపంతో నందం సుబ్బయ్యను అతి కిరాతకంగా వైసీపీ గూండాలు చంపేశారు. తెలుగు దేశంపార్టీ కార్య కర్తల పార్టీ... టీడీపీని ముందుకు నడిపించేది పసుపు సైనికులే. టీడీపీ కార్యకర్తలంతా ఎన్టీఆర్ ఆశయాలకు వారసులే. రానున్న ఎన్నికల్లో పసుపు సైనికులు తమ సైకిల్ వేగాన్ని పెంచాలి... ఎవరైనా వైసీపీ గూండాలు అడ్డొస్తే వారిని తొక్కుకుం టూ ముందుకు వెళ్లిపోవాలి. చంద్రబాబు బతికేది ప్రజల కోసమే... ఆయన చివరి శ్వాసవరకు ప్రజలే ఊపిరిగా బ్రతుకుతారు. చంద్ర బాబును అక్రమంగా జైల్లో నిర్బంధిస్తే... ఆ 53రోజులు రాష్ట్ర ప్రజలు చంద్రబాబుపై చూపిన ప్రేమ, విధేయత, విశ్వాసం చూసి ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం అర్థమైం ది. మనుషులు కొంత కాలం ఉంటారు...ఆ తర్వాత మరణిస్తారు...కానీ మంచి పనులు ఎప్పటికీ చిరకాలం మిగిలిపోతాయి... వాటిలో చంద్రబాబు నిర్మించిన హైటెక్ సిటీ, సైబరాబాద్, అమరావతి, పట్టి సీమ, పోలవరం, రాయలసీమకు తాగునీటి పథకాలు, సంక్షే మ పథకాలు ఇలా ఎన్నో శాశ్వతంగా నిలిచి పోతాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. రానున్న ఎన్నికల్లో పసుపు జెండాను ఎగరేద్దాం... ప్రజాస్వామ్యాన్ని నిల బెడదాం... భావితరాల భవిష్యత్తును కాపాడు కుం దాం... అని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.



# స్టేఆర్డర్ కాపీ తెచ్చేలోగానే ఇల్లు కూల్చేశారు!



- యువనేత ఎదుట చేనేత ప్రముఖుడి ఆవేదన
- తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ

మంగళగిరి (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరికి చెందిన తటస్థ ప్రముఖులతో లోకేష్ గురువారం భేటీ అయ్యారు. మంగళగిరి 4వ వార్డులో నివసిస్తున్న జంజ నం మల్లేశ్వరరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులు యువనేతకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలతోపాటు చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. గత ఏడాది అక్టోబర్ 5వ తేదీన నిర్మాణంలో ఉన్న తమ భవనాన్ని ఎమ్మెల్యే ఆర్కే ప్రోద్బలంతో అధికారులు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంత వాసులంతా దశాబ్దాలుగా ఎండోమెంట్స్ భూముల్లో నివాసం ఉంటున్నామని తెలిపారు. తాము ఇల్లు నిర్మించుకుంటుండగా నిలిపివేయాలని ఎండోమెంట్ అధికారులు నోటీసులు జారీచేశారన్నారు. వెంటనే తాము హైకోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చిందన్నారు. సంబంధిత కాపీని తెచ్చేలోపుగా అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేశారని వాపోయారు. లోకేష్ స్పందిస్తూ... జగన్, ఆయన సామంతరాజులకు తెలిసింది కూల్చివేతలు మాత్రమేనన్నారు. అధికారంలోకి వచ్చాక ఎండోమెంట్స్ వారికి ప్రత్యామ్నాయ భూమి చూపించి, దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిచ్చేలా తాము చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం చూపుతామని యువనేత హామీ ఇచ్చారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుచేస్తామని, ముడిసరుకు సబ్సిడీతోపాటు చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం 14వ వార్డుకు చెందిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాంద్రు శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో యువనేత కలుసుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి చేనేతలపై తమకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, వారికి ఏ కష్టమొచ్చినా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు. అందులో భాగంగానే మంగళగిరిలో 25 అత్యాధునిక మగ్గాలతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశామని, టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మంచి మెజారిటీతో అసెంబ్లీకి పంపాలని లోకేష్ కోరారు.









# కోనసీమను కలహాల సీమ చేశాడు

- జగన్‌పై ధ్వజమెత్తిన జనసేన అధినేత పవన్
- కోట్ల హామీలు ఏమయ్యాయని నిలదీత
- కొబ్బరికి పూర్వవైభవం తెస్తామని హామీ
- రాజకీయ దురంధరుడు బాబు అని ప్రశంస



అంబాజీపేట, పి.గన్నవరం (చైతన్యరథం): ప్రేమసీమగావున్న కోనసీమను జగన్ కలహాల సీమ చేశాడని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ధ్వజమెత్తారు. కోనసీమకు పూర్వ వైభవం తీసుకొస్తామని, జగన్ మాఫియాను ఏపీనుంచి తన్ని తరిమేస్తామన్నారు. డొక్కా సీతమ్మ పుట్టిన నేలను పవిత్రంగా చూస్తామన్నారు. కోనసీమలో క్రాప్ హాలిడే రాకుండా చూసుకుంటామని మాటిచ్చారు. గురువారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబుతో కలిసి పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఐదు కోట్ల మంది ప్రజలను కాపాడేందుకే ఎన్డీయే కూటమి ఏర్పడిందన్నారు. త్రివేణి సంగమంలా తెదేపా, భాజపా, జనసేన పని చేస్తాయన్నారు. కొబ్బరి, వరి రైతులకు కూటమి నేతలు అండగా ఉంటారన్నారు. రైతు భరోసా కేంద్రాలు కాకినాడ మాఫియా డాన్ చేతుల్లోకి వెళ్లాయని, వాటిని రైతులకు మేలు చేసే విధంగా మారుస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అలాగే, కోనసీమకు కొబ్బరి అనుబంధ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రకటించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని పవన్ హామీ ఇచ్చారు. కోనసీమకు ఇచ్చిన హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2022 జూలైలో జగన్ ఇక్కడ పర్యటించిన సమయంలో రూ.30 కోట్లు హామీలిచ్చి ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి అవసరం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

### మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్

కొనసీమలో పెద్ద కొడుకుగా ఉండే కొబ్బరి చెట్టు దిగుమతి ఇప్పుడు లేదని పవన్ వేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొబ్బరి పంటను కాపాడుతామన్నారు. గంగా భవానీ కొబ్బరి బొండాలు కోనసీమ రైతులకు అందిస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్ధరిస్తా మని, తన అన్న చిరంజీవి జనసేన కోసం ఐదు కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తుచేశారు. ఉపాధి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని పవన్ హామీ ఇచ్చారు. చిరంజీవి తనకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇవ్వటం వల్ల కోట్లాది ప్రజల ముందు నిలబడి మాట్లాడుతున్నానని అన్నారు. చంద్రబాబు రాజకీయ దురంధరుడు అని ప్రశంసిస్తూనే, తనకు పెద్దన్నలాగా వ్యవహరించి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వాలని కోరారు. తమ సొంత డబ్బులు కౌలు రైతులకు ఇచ్చామని గుర్తుచేస్తూ, కోనసీమలో రైలువెళ్లేలా కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన - తెలుగుదేశం - బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. జనసేన ఓట్లు టీడీపీ, బీజేపీ అభ్యర్థులకే వేయాలని పవన్ కళ్యాణ్ కోరారు.

# టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అప్పగిస్తాం: చంద్రబాబు



- టీడీపీ అధినేత వద్ద సమస్యలు చెప్పుకుని కన్నీటి పర్యంతమైన మహిళలు
- ఇళ్లు ఇవ్వకుండానే వాయిదాలు కట్టాలంటూ బ్యాంకు అధికారుల వేధిస్తున్నారు
- బలవంతంగా సంతకాలు చేయించుకుని అప్పు కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారు
- ఇళ్లు అప్పగించకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని ఫిర్యాదు

నిడదవోలు(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబును నిడదవోలులో గురువారం టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు కలిసి సమస్యలను ఏకరువు పెట్టారు. టిడ్కో ఇళ్లు తమకు అప్పగించకపోయినా రుణాలు చెల్లించాలని బ్యాంకుల నుండి నిత్యం సందేశాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటి తాళం అప్పగించేవరకూ రుణాలు అడగబోమని చెప్పి సంతకాలు చేయించుకున్న అధికారులు... ఇప్పుడు రూ.3 లక్షలు కట్టాలంటూ రోజూ ఫోన్లు చేసి వేధిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. బ్యాంకు అధికారులు నిత్యం ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.... పేదలకు మంచి ఇళ్లు ఉండాలన్న సంకల్పంతో టిడ్కో ఇళ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.1.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.1.5 లక్షలతో టిడ్కో ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. భూమి, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు చేసింది. అధికారంలోకి వస్తే ఉచితంగా ఇళ్లు ఇస్తామని జగన్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించకపోగా వాటిపై అప్పులు తెచ్చి భారం మోపారు. మరో నెల రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం వస్తుంది... మిగిలిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## నేడు వేమూరు, రేపల్లెలో
# చంద్రబాబు ప్రజాగళం సభలు



అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభలు శుక్రవారం బాపట్ల జిల్లా వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో జరగనున్నాయి. గురువారం రాత్రి అమలాపురంలో బసచేసిన చంద్రబాబు శుక్రవారం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు. అక్కడనుండి మధ్యాహ్నం 3.30కి బయలుదేరి వేమూరు నియోజకవర్గం కొల్లూరు చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుండి 5.30 వరకు కొల్లూరు, గౌడపాలెంలోని కాశీకృష్ణ ఆలయం సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. అక్కడనుండి రోడ్డు మార్గంలో బయలుదేరి రేపల్లె చేరుకుంటారు. రాత్రి 7 గంటల నుండి 8.30 వరకు రేపల్లె ఎన్టీఆర్ సర్కిల్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొని రాత్రికి రేపల్లెలోని పార్టీ ఆఫీసులో బస చేస్తారు.



శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో వైస్సార్సీపీకి భారీ షాక్ తగిలింది. టెక్కలి కండ్రవీధి నుండి 300 కుటుంబాల మత్స్యకారులు వైసీపీని వీడి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు.



# దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన దార్శనికుడు మోదీ

- సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు ప్రతిరూపం
- అన్నామలైని గెలిపిస్తే కోయంబత్తూరు గొంతుకై పోరాడతారు
- కోయంబత్తూరు ఎన్నికల ప్రచారసభలో యువనేత నారా లోకేష్

కోయంబత్తూరు: సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు ప్రతిరూపం ప్రధాని నరేంద్రమోదీ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొనియాడారు. తమిళనాడులోని కోయంబత్తూరు ఎంపీ అభ్యర్థి, ఈ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కుప్పుస్వామి కి మద్దతుగా పీలమేడు ప్రాంతంలో తమిళనాడు బీజేపీ ఆధ్వర్యాన గురువారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మోదీ అంటే ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం. మోదీ అంటే ప్రపంచం మెచ్చిన నాయకత్వం అన్నారు. అందుకే మోదీని మేకర్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా అని యావత్ ప్రపంచం ప్రశంసిస్తోంది. ప్రధాన మంత్రి అన్న యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికే మోదీ కొత్త నిర్వచనం చెప్పారు. పదేళ్లలో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన దార్శనిక నేత నరేంద్ర మోదీ. ఒకపక్క సంక్షేమ పథకాలను అందిస్తూనే.....దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతి శక్తి, భారత్ మాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చి సంపద సృష్టించారు. డీమానిటైజేషన్, జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేశారు. సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో దేశ ప్రజల్లో నమ్మకాన్ని నింపారు. మోదీ నేతృత్వంలో కోవిడ్ సంక్షోభాన్ని మన దేశం అధిగమించిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. 100 దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చి దేశ సమర్థతను మోదీజీ ప్రపంచానికి చాటి చెప్పారని లోకేష్ అన్నారు.

### అమెరికా, చైనాలకు దీటుగా భారత్ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచంలో 11 వ స్థానంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను 5 స్థానానికి తెచ్చిన సమర్థనేత నరేంద్ర మోదీ. రాబోయే 5 ఏళ్లలో అమెరికా, చైనాలతో పోటీ పడుతూ దీటైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని మార్చేందుకు ఆయన పనిచేస్తున్నారు. తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎంత గానో గౌరవిస్తారు. 74 వ యూఎన్ జనరల్ అసెంబ్లీ లో ప్రధాని తమిళంలో మాట్లాడారు. తమిళ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయించింది. తమిళనాడు అభివృద్ధి కోసం సుమారుగా రూ. 2. 31 లక్షల కోట్ల నిధులు కేటాయించారు. రైల్వేస్, రోడ్లు, ఆయుష్మాన్ భారత్ , బీమా యోజన, పరిశ్రమలకు రాయితీలు, తాగు, సాగునీటి ప్రాజక్టులు, స్మార్ట్ సిటీస్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు కేంద్రప్రభుత్వం అమలు చేసిందని లోకేష్ చెప్పారు.

### తమిళ ప్రజల పట్టుదల అంటే నాకు ఇష్టం

దేశంలోనే అపార అభివృద్ధికి అవకాశాలున్న నేల కోయంబత్తూరు. మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియాగా పేరొందిన కోయంబత్తూర్ రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గతంలో ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కోయంబత్తూర్ వచ్చాను. అనేకమంది పారిశ్రామికవేత్తలను, తెలుగు వారిని కలిసాను. ఎన్నికల ప్రచారానికి తమిళనాడు రావడం మాత్రం ఇదే మొదటి సారి... ఇదొక భిన్నమైన అనుభవం. తమిళ ప్రజల పట్టుదల నాకు ఇష్టం. తమిళ ప్రజలు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ఎంతగానో ప్రేమిస్తారు. తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి పోరాడుతూనే ఉంటారు.



### దమ్మున్న నాయకుడు అన్నామలైని గెలిపించండి

కర్ణాటకలో ఆయన సింగం... ఐపీఎస్. తమిళనాడులో ఆయన టీపీఎస్. టీపీఎస్ అంటే తమిళ్ పీపుల్ సర్వీస్. నేను అన్నామలై అభిమానిని.అన్నామలై నాకుమంచి మిత్రుడు. అన్నామలై ఒక దమ్మున్న నాయకుడు. కోయంబత్తూరు సర్వతో ముఖాభివృద్ధికి అన్నామలైని గెలిపించుకోండి. అన్నామలై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారంటూ నేను మీడియాలో కొన్ని కథనాలు చూశాను. అయితే ఆయన వివాదాలతో ఎదిగిన నాయకుడు కాదు. సొంత సామర్థ్యంతో ఎదిగిన వ్యక్తి. అన్నామలై కి ఒక విజన్ ఉంది, తమిళనాడు దశ, దిశా మార్చే మాస్టర్ ప్లాన్ అన్నామలై దగ్గర ఉంది. నా మిత్రుడు అన్నామలై తరపున ప్రచారం చెయ్యడానికి ఇక్కడికి వచ్చాను. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఐపీఎస్ సాధించారు. సామాన్యుడి బాధలు చూసి నాయకుడిగా మారాడు. ఎన్ మన్, ఎన్ మక్కల్ పాదయాత్ర ఒక చరిత్ర... అన్నామలై తమిళ ప్రజల మనస్సు గెలుచుకున్నారు. అన్నామలై కి రైతు కష్టం తెలుసు, ఉద్యోగాలు లేక యువత పడుతున్న బాధలు తెలుసు, మహిళల సమస్యలు తెలుసు, పారిశ్రామిక వేత్తలు పడుతున్న ఇబ్బందులు తెలుసు. అన్నామలై మార్పు కోసం పోరాడుతున్నారు. ఈ ఎన్నికల్లో కోయంబత్తూరు ప్రజలు అన్నామలైని ఆశీర్వదించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. ప్రజలకి సేవ చెయ్యడానికి మీరు ఉద్యోగం వదులుకుంటారా? మీరు ఐఏఎస్, ఐపీఎస్ లేదా ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని ప్రజలకి సేవ చెయ్యడానికి ముందుకు వస్తారా? అలాంటిది చిన్న వయస్సులో ఐపీఎస్ వదులుకొని ప్రజలకు సేవ చేస్తానని ముందుకు వచ్చిన సింగం అన్నామలై అని లోకేష్ అన్నారు.

### అన్నామలై కల - వికసిత్ కోయంబత్తూరు

అన్నామలై కల వికసిత్ తమిళనాడు - వికసిత్ కోయంబత్తూరు. ఆయనను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి మీ సమస్యలు తీరుస్తారు. గతంలో సీపీ రాధాకృష్ణన్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడ ఎంపీగా పనిచేసారు. ఇప్పుడు యువకుడు అన్నామలైకి అవకాశం ఇవ్వండి. ప్రస్తుతం కోయంబత్తూరు పార్లమెంట్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయి. కోయంబత్తూరు సిటీ కూడా ఒక దశ వరకూ అభివృద్ధి చెంది ఆగిపోయింది. యువతకు ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారు, తాగునీటి సమస్య, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇక్కడ ఉన్న ఫౌండరీలు ఎదుర్కొంటున్న సమస్యలు, పవర్ లూమ్, హ్యాండ్ లూమ్స్ సమస్యలు, ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమల సమస్యలు, అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు అన్నీ అన్నామలైకి తెలుసు. కోయంబత్తూరులో అన్నామలైని గెలిపిస్తే, మీకు అయనను ప్రశ్నించే హక్కు వస్తుందని లోకేష్ అన్నారు.

### అన్నామలైని గెలిపిస్తే పోరాడి నిధులు తెస్తాం

కోయంబత్తూరు అభివృద్ధి, ఇక్కడి ప్రజల సమస్యలు తీర్చడానికి అన్నామలై కి ఒక విజన్ ఉంది. ఒక్క కంపెనీ, ఒక్క ఆటోమొబైల్ ఇండస్ట్రీ తీసుకురావడానికి ఎంత కష్టపడాలో నాకు తెలుసు. ఇక్కడ ఫౌండరీలను లేటెస్ట్ టెక్నాలజీతో అప్‌గ్రేడ్ చెయ్యాలి. పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులను , పరిశ్రమను ఆదుకోవాలి. ఆటోమొబైల్ ఇండస్ట్రీ అభివృద్ధి కి స్పెషల్ జోన్స్ ఏర్పాటు చెయ్యాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చెయ్యాలి. స్టార్ట్ అప్ కంపెనీలు అభివృద్ధి చెయ్యడానికి పెద్ద ఎత్తున రాయితీలు ఇవ్వాలి. డిఫెన్స్ కారిడార్ లో ఎన్నో అవకాశాలు ఉన్నాయి, దానిని అభివృద్ధి చెయ్యాలి. తాగునీటి సమస్య, రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలి.కోయంబత్తూరు పార్లమెంట్‌కి ఏం కావాలో అన్నామలైకి తెలుసు. పంచాయతీ ప్రెసిడెంట్ నుండి పార్లమెంట్ వరకూ ఒకే పార్టీ ఉంటే ప్రశ్నించే వారు ఉండరు, అన్నామలైని గెలిపిస్తే ఇక్కడి సమస్యలపై పోరాడతారు. కేంద్రంనుంచి నిధులు తెచ్చి పెద్దఎత్తున అభివృద్ధి చేస్తారని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

కాగా శుక్రవారం ఉదయం 8 గంటలకు సింగనల్లూర్ ఇందిరా గార్డెన్స్‌లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశమై అన్నామలై విజయానికి సహకరించాలని లోకేష్ కోరతారు. అనంతరం కోయంబత్తూరు నుంచి ప్రత్యేకవిమానంలో గన్నవరానికి వచ్చి, సాయంత్రం యథావిధిగా మంగళగిరి నియోజకవర్గంలో రచ్చబండ కార్యక్రమాలకు హాజరవుతారు.

### ఏపీలో కూటమి గెలుపు ఖాయం - అన్నామలై

ఈ సభలో కోయంబత్తూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ ప్రపంచ దేశాల నుండి కంపెనీలు తెచ్చి హైదరాబాదును ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదని కొనియాడారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలసి కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఏపీలో కూటమి గెలుపును ఇక అధికారికంగా ప్రకటించడమే మిగిలింది. తమిళనాడులో డీఎమ్‌కే చేస్తున్నట్లుగానే ఏపీలోను అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అన్యాయంగా అక్కడి అధికారపార్టీ అరెస్టుచేసింది.ఇప్పుడు ఏపీ ప్రజలందరూ కూటమి వైపు చూస్తున్నారు. ఏపీ రానున్న రోజుల్లో అభివృద్ధిలో దూసుకుని వెళుతుంది... దాన్ని మనం కళ్ళారా చూస్తాము. అలానే ఇక్కడ కోయంబత్తూరు అభివృద్ధి చెందుతుంది. కోయంబత్తూరులోఉన్న తెలుగుప్రజల కోసం నారా లోకేష్ వచ్చారంటూ తన గెలుపు కోసం వచ్చిన లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# సీఎం, డీజీపీ అసమర్థత వల్లే పోలీసులకు ఈ దుస్థితి

## మండిపడ్డ టీడీపీ నేత వర్ల రామయ్య

- కానిస్టేబుల్ శంకర్రావు ఆత్మహత్యకు జగన్‌రెడ్డిదే బాధ్యత
- సిబ్బంది ఇబ్బందులు పట్టించుకోకుండా జగన్ సేవలో తరిస్తున్న డీజీపీ
- పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవద్దు
- అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం

అమరావతి(చైతన్యరథం): జగన్ పాలనలో పోలీసు ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. కొంత మంది పోలీస్ అధికారులు జగన్‌రెడ్డికి తొత్తులుగా పనిచేయడం వల్ల పోలీస్ సిబ్బంది ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వచ్చిందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ చేతగాని ముఖ్యమంత్రి, ఆయనకు తొత్తుగా మారిన డీజీపీ వ్యవహార శైలి కారణంగా పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు ఉద్యోగులకు రావాల్సిన సరెండర్ లీవ్స్, అడిషనల్ లీవ్స్, టీఏ, డీఏలను ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలన్నారు. అప్పుల బాధ తాళలేక కానిస్టేబుల్ శంకర్రావు ఆత్మహత్య చేసుకోవటానికి జగన్‌రెడ్డే కారణమన్నారు. పోలీసులతో బండ చాకిరి చేయిస్తూ..కనీసం వారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసమర్థ ప్రభుత్వంతో పోలీసు ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు కుమ్మక్కై ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చేతులెత్తేశారని వర్ల తప్పుబట్టారు.

**జగన్ సేవలో తరిస్తున్న డీజీపీ**

సిబ్బంది గురించి పట్టించుకోకుండా..జగన్ సేవలో డీజీపీ తరిస్తున్నారని రామయ్య తీవ్రవిమర్శలు చేశారు. చేతగాని జగన్‌రెడ్డి పాలనలో పోలీసు సిబ్బంది ఉగాది, రంజాన్ పండుగలు కూడా చేసుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. పోలీసులకు సరైన వైద్య సేవలు కూడా అందడంలేదన్నారు. గృహనిర్మాణ రుణాలను ఐపీఎస్ అధికారులు కొట్టేయడం దారుణమన్నారు. ఇది పెద్ద స్కామ్ అని దానిపై విచారణ చేస్తామని పేర్కొన్నారు.

**పోలీసులకు టీడీపీ భరోసా**

కానిస్టేబుల్ శంకర్రావు కుంటుబానికి టీటీడీ సానుభూతి తెలియజేస్తోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసుకు టీఏ, డీఏలను విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా... పోలీసులకు టీఏ, డీఏలను వెంటనే విడుదల చేస్తామంటే మేము సహకరిస్తామన్నారు. పార్టీఅధినేత చంద్రబాబును అడిగి మద్దతు తెలుపుతామన్నారు. పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవద్దని.. 50రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

**సజ్జలకు బుద్ధి, జ్ఞానం లేదు**

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బుద్ధి, జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నాడని.. వాలంటీర్లను బానిసలుగా వాడుకుని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని



వర్ల రామయ్య మండిపడ్డారు. వాలంటీర్లకు పదివేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇస్తే సజ్జలకు వచ్చిన నెప్పేమిటో చెప్పాలన్నారు. సజ్జల తీసుకునేది ప్రభుత్వ సొమ్ము...చేసేది జగన్‌కు పాదసేవ అన్నారు. త్వరలోనే జే బ్యాచ్‌కు శ్రీ కృష్ణ జన్మ స్థానం ఖాయమని వర్ల స్పష్టం చేశారు.

# ఫేక్ వీడియోలతో తప్పుడు ప్రచారం

**వైసీపీ తీరుపై మండిపడ్డ చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): తప్పుడు వార్తలు సృష్టించి, సోషల్ మీడియాలో ప్రచారం చేసే ఫేక్ పరిశ్రమను వైసీపీ తెరపైకి తెచ్చిందని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. టీడీపీ నేతలతో గురువారం ఉదయం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ జగన్‌ను ఇంటికి పంపాలని ప్రజలు నిర్ణయించడంతో ఫేక్ పరిశ్రమను ఆశ్రయించారని విమర్శించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నివేదిక పేరిట ఈటీవీ న్యూస్ చానల్‌లో ప్రసారమైనట్లుగా ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఫేక్ వీడియో అని ఈటీవీ ఇప్పటికే ఖండించింది. తాజాగా ఇదే అంశంపై టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. ఫేక్ పరిశ్రమలో భాగంగా తప్పుడు వీడియోలతో గందరగోళం సృష్టిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఈటీవీ విశ్వసనీయత దెబ్బతీసేలా ఆ చానల్ పేరుతో ఫేక్ వీడియోలు సృష్టిస్తున్నారని, ప్రజలు నమ్మే న్యూస్ చానల్ పేరుతో తప్పుడు వీడియోలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ వీడియోలు ప్రచారం చేస్తే ప్రజలు నమ్మేస్తారనే దుస్థితికి వైసీపీ నేతలు దిగజారారని విమర్శించారు. ఫేక్ ప్రచారం కోసం వీళ్లు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోను కూడా వదల్లేదన్నారు. వైసీపీ ఫేక్ ప్రచారాలను దీటుగా తిప్పికొట్టాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సూపర్-6 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఇక, వాలంటీర్లతో తప్పుడు పనులు చేయించి జైలుకు పంపాలని చూస్తున్నారు, వాలంటీర్లను బానిసలుగా మార్చి ఊడిగం చేయించుకుంటున్నారని ధ్వజమెత్తారు. వాలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామంటే వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైసీపీ దాడులను సమర్థంగా తిప్పికొట్టాలని, కూటమిలో ఏ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్నా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఓట్లు పడేలా నాయకులు కృషి చేయాలని సూచించారు.

# పులివెందుల అసెంబ్లీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- బీటెక్ రవికి భద్రత కల్పించాలి
- సీఐ అశోక్‌రెడ్డిని బదిలీ చేయాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల లేఖ



న్యూఢిల్లీ: పులివెందుల అసెంబ్లీపై ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ లేఖ రాశారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని ఈసీఐ ఆదేశించినా కొంతమంది అధికారులు అధికారపార్టీ ఒత్తిడితో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. పులివెందులలో జగన్‌రెడ్డిపై పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి నియోజకవర్గంలో తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలోనే ఈసీఐకి తాము లేఖ రాశామని గుర్తుచేశారు. బీటెక్ రవికి వ్యక్తి గతంగా తగు భద్రత కల్పించటంతోపాటు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ.. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించిన సీఐ కే.అశోక్‌రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని కనకమేడల కోరారు. పులివెందుల నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెంచాలని కూడా కోరారు. పులివెందుల చినచౌక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి గత ఐదేళ్లుగా ఒకే స్థానంలో పనిచేస్తున్నారు. కానీ, ఆయనను బదిలీ చేయకుండా జిల్లా ఎస్పీ ఏవో కారణాలు చెబుతూ అధికార పార్టీకి సహకరిస్తున్నారన్నారు. అది ఫంక్షనల్ పోస్ట్ అంటూ..ఎన్నికల సంఘం ఫంక్షనల్ పోస్టులకు అభ్యంతరం తెలపలేదంటూ అశోక్‌రెడ్డి బదిలీని ఎస్పీ అడ్డుకుంటున్నారు. సీఎం జగన్‌రెడ్డిపై పోటీ చేస్తున్న బీటెక్ రవికి ఎటువంటి ప్రాణహాని లేదని స్థానిక ఎస్పీ చెప్పడం వాస్తవ విరుద్ధం. రవికి భద్రత కల్పించే విషయంలో ఎన్నికల అధికారులైన డీఈఓ, సీఈఓలు ఎటూ తేల్చకపోవడం ఎన్నికల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఎంపికలో ఎన్నికల అధికారులు, పోలీసులు.. పోటీ చేస్తున్న అభ్యర్థులను సంప్రదించి నిర్ణయంతీసుకోవాలని ఈసీఐ చాలా స్పష్టంగా చెప్పినా జిల్లా అధికారులు పట్టించుకోవటం లేదు. స్థానిక ఎస్పీ పులివెందులలోని మొత్తం 68 కేంద్రాలలో కేవలం 32మాత్రమే సమస్యాత్మక కేంద్రాలని ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఎస్పీ నిర్ణయించిన కేంద్రాలనే డీఈఓ ఖరారు చేసి ఏపీ సీఈఓకు పంపారు.

**పాడా ఓఎస్‌డీ తీరుపై విచారణ జరపించాలి**

పులివెందుల డెవలప్మెంట్ అథారిటీ (పాడా) ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి విపక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి అధికారపార్టీకి అనుకూలంగా పని చేసినందుకు సీఎం ఆశీస్సులతో ఇటీవలే ఐఏఎస్ క్యాడర్‌ను పొందారు. పాడా ఆఫీస్‌ను ఇటీవల పులివెందుల రిటర్నింగ్ అధికారి ఆఫీసుకు పక్కనే ఉన్న మినీ సెక్రటరీయేట్‌కు మార్చారు. వైకాపా ఎన్నికల కార్యకలాపాలను పర్యవేక్షించడం కోసమే పాడా ఆఫీసును ఎన్నికల ఆఫీసు దగ్గరకు మార్పు చేశారు. అయినప్పటికీ దీనిపై జిల్లా ఎలక్షన్ ఆఫీసర్(డీఈఓ) ఎటువంటి అభ్యంతరం వ్యక్తంచేయలేదు. ఈవిషయం పైనా కేంద్ర ఎన్నికలసంఘం విచారణజరిపించాలి. పైన పేర్కొన్న విషయాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిపెట్టి బీటెక్ రవికి వెంటనే భద్రత కల్పించాలి. ప్రత్యేక పోలీస్ పర్యవేక్షకుడి ద్వారా పులివెందులలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నిష్పక్షపాతంగా నిర్ణయం తీసుకోవాలి. పోలీసులతో సమాంతరంగా ఒక వ్యవస్థనే నడిపిస్తున్న అశోక్‌రెడ్డిని వెంటనే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని కనక మేడల కోరారు.

## వైసీపీకి కొమ్ముకాస్తే మూల్యం చెల్లించుకుంటారు

**అధికారులకు దేవినేని హెచ్చరిక**

- సజ్జలవి చిల్లర రాజకీయాలు
- సజ్జల తనయుడు భార్గవ్ ఆధ్వర్యంలో తప్పుడు వార్తల సృష్టి
- సీఈఓ, డీజీపీలకు ఫిర్యాదు చేస్తాం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలు కావటం లేదని.. వైసీపీ కోడ్ మాత్రమే చెల్లుబాటవుతోందని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రశ్నించిన ప్రజలపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ గుండాలు ప్రజలపై, పోలీస్‌లపై దాడులుచేస్తే జగన్ తొత్తులుగా పనిచేస్తున్న అధికారులు స్వామి భక్తి చూపిస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీకి కొమ్ము కాస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సిట్ చీఫ్ రఘురామిరెడ్డి మాదిరే ప్రవర్తిస్తే తగిన గుణపాఠం తప్పదన్నారు. సీఎం జగన్, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి,సీఎం కార్యాలయ అధికారి ధనుంజయ్‌రెడ్డి చెప్పినట్లుగా పనిచేసే అధికారులు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. బాధ్యత గల అధికారులు ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

**జగన్ బస్సు యాత్ర... తుస్సు యాత్ర అయింది**

వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఓటమి తప్పదని తెలిసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. జగన్ బస్సు యాత్రకు జనం రాక.. బస్సు యాత్ర తుస్సు యాత్ర కావడంతో... సజ్జల రామకృష్ణారెడ్డికి ఫ్రస్టేషన్ పెరిగి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని దేవినేని మండిపడ్డారు.

**సజ్జలవి చిల్లర రాజకీయాలు**

ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ సజ్జల దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీఎన్, టీవీ 5, ఈనాడు, చంద్రబాబు మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ సొమ్ములు దిగమింగుతున్న ప్రభుత్వ సలహాదారులు ఎవరికి పనిచేస్తున్నారు? ఎవరికి సలహాలు ఇస్తున్నారో చెప్పాలన్నారు. ఇకనైనా సజ్జల చిల్లర చేష్టలు,చిల్లర రాజకీయాలు, ఫేక్ మాటలు మానుకోవాలని దేవినేని హితవు పలికారు.

**తాడేపల్లిలో ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీ**

తాడేపల్లిలోని వెస్ట్ స్పేస్ బిల్డింగ్‌లో ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని సజ్జల, ఆయన తనయుడు భార్గవ్‌రెడ్డి నడుపుతున్నారని దేవినేని ఆరోపించారు. అక్కడ తయారు చేసిన తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారన్నారు. ఆ ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులు 300మంది పని చేస్తున్నారన్నారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఎంబ్లమ్ ను మార్చి ఫేక్ న్యూస్‌లు పోస్ట్ చేసేంతగా దిగజారి ప్రవర్తిస్తున్నారన్నారు. దీనికి కీలక సూత్రధారి సజ్జల తనయుడు సజ్జల భార్గవ్ రెడ్డే అన్నారు. ఇంత జరుగుతున్నా.. వీటిపై డీజీపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. వెంటనే ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీపై దాడి చేసి పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే తప్పు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడుతుందన్నారు. ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో), డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని దేవినేని తెలిపారు.

## ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

విశాఖ: విశాఖపట్నంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ శంకర్రావు బలవన్మరణానికి పాల్పడ్డారు. తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. నగరంలోని మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన పోలవరపు శంకర్రావు ద్వారకానగర్ లోని జ్యోతి బుక్ డిపో సమీపంలోని ఐవోబీ బ్యాంక్ వద్ద గన్‌మ్యాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం ఉదయం 5 గంటలకు విధులకు హాజరయ్యారు. 6 గంటల సమయంలో తన వద్ద ఉన్న తుపాకీతో ఛాతీపై కాల్చుకున్నారు. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో వచ్చిన శబ్దంతో సమీపంలో ఉన్న సిబ్బంది వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది. దీంతో వారు ద్వారకా పోలీస్ స్టేషనుకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఏడేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ద్వారకానగర్ ఏసీపీ రాంబాబు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు.

# పోలీసుల సమస్యలు పరిష్కరిస్తాం

### కానిస్టేబుల్ శంకర్రావు ఆత్మహత్య బాధాకరమన్న చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ శంకర్రావు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. శంకర్రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్రంలో పోలీసు సిబ్బందిపై రకరకాల ఒత్తిళ్లు ఉన్న మాట వాస్తవం అన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా శాంతిభద్రతలు కాపాడే పోలీసుల ఆర్థిక పరిస్థితులను, ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా, కానిస్టేబుళ్ల విషయంలో సరెండర్ లీవ్, అడిషనల్ సరెండర్ లీవ్ బకాయిలు ఎన్నో నెలలుగా చెల్లించాల్సి ఉందని వివరించారు. టీఏ, డీఏ బకాయిలు కూడా చెల్లించడంలేదని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. పీఆర్సీ ప్రకటన కూడా ఉద్యోగులను మోసం చేసిందని పేర్కొన్నారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ అన్నారు... అది అమలు చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే మొదట పోలీసు శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి. అటు ఖాళీల భర్తీ లేదు... ఇటు వీక్లీ ఆఫ్ లేదు. పోలీసులకు కూడా కుటుంబాలు ఉంటాయన్న విషయం గుర్తించాలి. ఇవి కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా తమ అవినీతికి, అరాచకాలకు సహకరించాలని పోలీసులను ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి చేస్తున్నారు. ఇవన్నీ పోలీసులపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక పోలీసుల సమస్యలపై దృష్టి పెట్టి



పరిష్కారానికి కృషి చేస్తాం. ఈ మేరకు పోలీసు సోదరులకు హామీ ఇస్తున్నానని చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# నిషేధిస్తామని చెప్పి మద్యంపైనే లక్ష కోట్లు దోచేశారు

- ఎన్డీఏ ప్రభుత్వం రాగానే విచారణ జరిపిస్తాం
- మూల విరాట్‌సహా బాధ్యులపై చర్యలు
- మద్యం ఆదాయంపై వేల కోట్ల అప్పు సిగ్గుచేటు
- కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు
- ధ్వజమెత్తిన కూటమి నేతలు బొండా, లంకా, గాదె

అమరావతి(చైతన్యరథం): మద్యనిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఐదేళ్లలో మద్యం అమ్మకాల్లోనే లక్ష కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డారని ఎన్డీఏ కూటమి నేతలు ధ్వజమెత్తారు. నాసిరకం మద్యంతో లక్ష మంది ప్రాణాలు తీసి ఆడబిడ్డల మంగల్యాలు తెంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకున్న డబ్బులను ఎన్నికల కోసం కంటైనర్లలో తరలిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ అవినీతిని బయటకు తీసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం కూటమి నేతలు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు, ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన నాయకుడు గాదె వెంకటేశ్వరరావు సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### ప్రజారోగ్యానికి జగన్ తూట్లు: బొండా

కల్తీ మద్యం, జే బ్రాండ్లతో ప్రజారోగ్యానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్‌కు ఏపీని కేరాఫ్‌గా మార్చి... రాష్ట్రంలో



భారీగా రవాణా చేస్తున్నారన్నారు. జగన్ వచ్చాకే వేల కోట్ల డ్రగ్స్ దందా జరుగుతోందని మండిపడ్డారు. అక్రమ మద్యం రవాణా విచ్చలవిడిగా జరుగుతోందన్నారు. నెల్లూరు ప్రభుత్వ మద్యం షాపుల్లో గోవా నుంచి వచ్చిన లిక్కర్ అమ్మకాలు జరగటం, విదేశాల నుండి విజయవాడ చిరునామాతో టన్నుల కొద్ది వచ్చిన డ్రగ్సే దీనికి నిదర్శనమన్నారు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.40వేల కోట్లు అప్పు తేవడం సిగ్గుచేటన్నారు.

### లక్ష కోట్ల దోపిడీ... లక్ష మంది ప్రాణాలు బలి

జగన్ కల్తీ మద్యంతో లక్ష మంది ప్రాణాలు పోయాయన్నారు. ప్రజల ప్రాణాలు తీసి ఐదేళ్లలో లక్ష కోట్లను జగన్‌రెడ్డి దోచుకున్నారని బొండా ఆరోపించారు. దోచుకున్న డబ్బులు తాడేపల్లి ప్యాలెస్ నుండి కంటైనర్లలో ఎన్నికల కోసం తరలిస్తున్న విషయం బయటపడిందన్నారు. కల్తీ మద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంపుతున్న జగన్‌కు త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ అవినీతిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. జగన్ అవినీతిని బయట పెట్టేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.



## దొంగ చేతికి అధికారమిచ్చారు

**- గాదె**

ఒక్క ఛాన్స్ అంటే నమ్మి రాష్ట్ర ప్రజలు దొంగ చేతికి అధికారం ఇచ్చారని జనసేన నాయకుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జగన్ రెడ్డి తనకు అలవాటైన రీతిలో దొంగ వ్యాపారాలతో దోచుకోవడమే ధ్యేయంగా పాలన సాగించాడని మండిపడ్డారు. జగన్ కు వ్యాపారమే తెలుసు కాని.. పాలన తెలియదన్నారు. మేని ఫెస్టోను ఖురాన్, బైబిల్, భగవద్గీత అన్న జగన్ ఆ మాట ఏమైందో చెప్పాలన్నారు. మద్యపాన నిషేధంపై జగన్ మాట తప్పి.. మద్యాన్నే ఆదాయంగా మార్చి దోపిడీకి తెరలేపారన్నారు. నేడు రోడ్డుప్క చిన్న దుకాణాల్లో కూడా డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నా... ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కేవలం నగదు లావాదేవీలు మాత్రమే అనుమతించటం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. అక్రమ అమ్మకాలు, అక్రమ లావాదేవీలతో గడిచిన ఐదేళ్లలో లక్షల కోట్లు కొల్లగొట్టి తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారన్నారు. జగన్ నాసిరకం మద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై జగన్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ దుర్మార్గాన్ని ప్రజలు గమనిస్తున్నారని, తప్పకుండా బుద్ధి చెబుతారన్నారు. కూటమి అధికారంలోకి వస్తే మద్య నియంత్రణకు కృషి చేస్తామని... ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తామన్నారు. ప్రజా శ్రేయస్సు కోరే కూటమిని ఆదరించి గెలిపించాలని కోరారు.

### జగన్ మిత్రులకు ఆదాయం...

## రాష్ట్ర ప్రజలకు అనారోగ్యం

**- లంకా**

రాష్ట్రంలో జరుగుతున్న నాసిరకపు మద్యం అమ్మకాలు జగన్ మిత్రులకి ఆదాయ కిక్కు - పేదల ఆరోగ్యానికి ముప్పు మారిందని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు మద్య నిషేధం చేస్తానన్న జగన్..ఇప్పుడు మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చుకోవడం సిగ్గుచేటన్నారు. గత ఐదేళ్లలో మద్యం మాఫియా ద్వారా లక్ష కోట్లు "జె గ్యాంగ్ " కొల్లగొట్టిందన్నారు. అవినీతి కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులకు అనుమతి ఇవ్వటం లేదన్నారు. మద్యం తయారీ కంపెనీలన్నీ జగన్ సన్నిహితులవేనన్నారు. జగన్ కుటుంబ సభ్యులు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరిపోయారన్నారు. ఆయన కనుసన్నలలోనే రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలు పని చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జరిగిన నాసిరకపు మద్యం అమ్మకాల్లో అవినీతి, అక్రమాల చిట్టా పై విచారణ జరిపి మూల విరాట్ తోపాటు అందులో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ జైలుకు పంపిస్తామన్నారు. మద్యం నియంత్రణ కోసం కనీసం జిల్లాకు ఒక్క అడిక్షన్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని దినకర్ అన్నారు.

### వాసుదేవ రెడ్డి కనుసన్నల్లో మద్యం మాఫియా

ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి కనుసన్నల్లోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని దినకర్ తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరా చేసేందుకు వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తక్షణం వాసుదేవ రెడ్డిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. 2014 - 2019 మధ్య కాలంలో మద్యం ఆదాయం ఎంత? నిషేధం అని జగన్ చెప్పాకా నేటి పరిస్థితి ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. దశలవారీ మద్యం నిషేధం అన్న తరువాత రాష్ట్రంలో ఎక్సయిజ్, వ్యాట్ ఆదాయం క్రమంగా తగ్గాల్సిందిపోయి పెరగడం దౌర్భాగ్యమన్నారు. జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పన్నుల రూపంలో ఆర్జించిన ఆదాయం రమారమి 2019 - 20 కి రూ. 17,300 కోట్లు, 2020 - 21 కి రూ. 21,500 కోట్లు, 2021 - 22 కి రూ. 26,700 కోట్లు, 2022 - 23 కి 30,600 కోట్లు, 2023 - 24 కి రూ. 35,000 కోట్లు పైమాటేనని దినకర్ చెప్పారు.

### ఢిల్లీ మద్యం కుంభకోణాన్ని మించి..

స్వంత వారి లాభం కోసం మద్య నిషేధం హామీని గాలికొదిలేసిన జగన్ మద్యమే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం నుండి వచ్చే వ్యాట్ ఆదాయాన్ని బేవరేజ్ కార్పొరేషన్‌కి తరలించి, కార్పొరేషన్ పేరుతో 20 సంవత్సరాలలో తిరిగి చెల్లించే విధంగా 25,000 కోట్ల రూపాయిల రుణం తీసుకొచ్చి, ఇక ఎప్పటికీ మద్య నిషేధం అనేది జరగకుండా జగన్ కుట్ర చేశారన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులను ఆనుకొని మద్యం దుకాణాలు ఉండకూడదు అనే నిబంధనలున్నప్పటికీ.. దీనిపైనా సుప్రీంకోర్ట్ తీర్పులున్నా వాటిని బేఖాతరు చేస్తూ మద్యం అమ్మకాలు పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టటం దౌర్భాగ్యమన్నారు. జంగారెడ్డిగూడెంలో నాటు సారా వల్ల 25 మంది చనిపోయి సంవత్సరం దాటినా దాని వెనుక ఉన్నదెవరో ఇంత వరకు ఎందుకు బయటకు రాలేదో జగన్ సమాధానం చెప్పాలన్నారు.. వీటిని సహజ మరణాలుగా చిత్రీకరించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేయలేదా అని ప్రశ్నించారు. 2019 తరువాత నాసిరకపు మద్యం వల్ల లివర్ వ్యాధులు పెరిగినట్లు తెలిపారు.

ఢిల్లీలో బయటపడిన మద్యం స్కామ్ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కుంభకోణం చాలా పెద్దదన్నారు రాబోయే కాలంలో కేంద్ర విచారణ సంస్థల ద్వారా నిజాల నిగ్గు తేలుస్తామన్నారు. మద్యం కుంభకోణం మూలవిరాట్ కు జైల్ జీవితం ఖాయమన్నారు. నూతన తెలుగు ఏదాది కొత్త మార్పుతో ప్రారంభమై జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యమని దినకర్ అన్నారు.



## టూకీగా..

### వాలంటీర్లతో అంబటి సమావేశం రాజీనామా చేయాలని ఒత్తిడి

సత్తెనపల్లి: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మంత్రి అంబటి రాంబాబు తన కార్యాలయంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంబటి.. పార్టీకి అనుకూలంగా పని చేయాలని, అవసరమైతే రాజీనామా చేయాలంటూ వాలంటీర్లపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలోనే వాలంటీర్లను తన కార్యాలయానికి పిలిపించి రాజీనామా చేయాలంటూ బెదిరింపులకు దిగారు. వాలంటీర్లను ఎన్నికల్లో ఉపయోగించ కూడదని ఎన్నికల సంఘం ఆదేశించినా అంబటి బేఖాతరు చేస్తున్నారు. వాలంటీర్లతో అంబటి సమావేశంపై ప్రతిపక్షాల మండిపడ్డాయి.

కడప: ఉమ్మడి కడప జిల్లాలోనూ రాజీనామాలు చేయాలంటూ వాలంటీర్లపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. రాజీ నామాలు చేసి తమతో కలిసి ప్రచారానికి రావాలని వైసీపీ నేతలు పట్టుబడుతున్నారు. అయితే వాలంటీర్లలో ఎక్కువ మంది ఇందుకు నిరాకరిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10,694 మంది వలంటీర్లు ఉంటే ఇప్పటివరకు కేవలం 575 మంది మాత్రమే రాజీనామా చేయటం గమనార్హం.

### టీటీడీ చైర్మన్‌పై సీఈఓకు ఫిర్యాదు

అమరావతి: టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు బీజేపీ, జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు. కరుణాకర్‌రెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. కోడ్ అమల్లో ఉండగానే టీటీడీ సిబ్బంది వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకున్నారని ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా అధికార దుర్వినియోగం చేసి రూ.1500 కోట్ల మేర కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకుడు భానుప్రకాష్ రెడ్డి నేతృత్వంలో రెండు పార్టీల ప్రతినిధులు సీఈఓకు కలిశారు.

### టీడీపీ ప్రచార రథం ధ్వంసం

బాపట్ల: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయి. బాపట్ల జిల్లాలో టీడీపీ ప్రచార రథాన్ని వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలం ఏల్చూరులో టీడీపీ ప్రచార రథాన్ని అడ్డుకున్న వైసీపీ కార్యకర్తలు డ్రైవర్ పై దాడి చేసి, వాహనాన్ని ధ్వంసం చేశారు. ఘటనపై సంతమాగులూరు పోలీసులకు డ్రైవర్ ఫిర్యాదు చేశారు.

### వైసీపీని ఓడిద్దాం, అమరావతిని నిర్మిద్దాం

**- దళిత బహుజన ఫ్రంట్, కాపునాడు పిలుపు**

అమరావతి: వైసీపీని ఓడిద్దాం... అమరావతిని నిర్మిద్దామని దళితబహుజన ఫ్రంట్, కాపునాడు నాయకులు పిలుపునిచ్చారు. ఆ మేరకు విజయవాడలోని కాపునాడు కార్యాలయంలో గురువారం కరపత్రం ఆవిష్కరించారు. సీఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత, బహుజనులకి తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం దళితులు, బహుజనులకు ఇచ్చిన 21 పథకాలను జగన్ సర్కారు రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించడం అన్యాయమన్నారు. విదేశీ విద్యకి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం ఏంటని దళిత బహుజన, కాపునాడు నేతలు ప్రశ్నించారు. హత్యలు చేసిన వారికి సైతం జగన్... ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని దుయ్యబట్టారు.

# ఆపద్ధర్మ ప్రభుత్వ రెవెన్యూ ఖర్చులను ఈసీ పర్యవేక్షించాలి

***టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ డిమాండ్***

- **మార్చి నెలలోనే రూ.13 వేల కోట్ల చెల్లింపులు**
- **సాధారణంగా నెలకు ఆరు వేల కోట్లు దాటని రెవెన్యూ ఖర్చు**
- **ఎన్నికల సమయంలో సొంత మనుషులకు నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు**



అమరావతి, చైతన్యరథం: ప్రతి మాసంలో ఆయిదారు వేల కోట్లు దాటని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు జనవరి నుంచి దాదాపు రెండింతలు పెరిగిందని, ఎన్నికల సమయంలో మార్చి నెలలో మరింత పెరిగి 13 వేల కోట్లు రూపాయలకు చేరుకుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. హద్దు, అదుపు లేకుండా అపద్ధర్మ ప్రభుత్వం చేస్తున్న రెవిన్యూ ఖర్చులను ఈసీ పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కూడా ఈ ఖర్చులు ఏఏ పద్దుల కింద చేస్తున్నారో స్పష్టమైన వివరాలు తెప్పించుకొని రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు. ఈ మేరకు విజయకుమార్ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వడ్డీలు, సబ్సిడీలు, పెన్షన్లు, జీతాలు, తదితరాలు అలాగే వున్నాయని, కానీ రెవెన్యు ఖర్చు మాత్రం విపరీతంగా పెరుగుతోందన్నారు. ప్రభుత్వ రోజు వారీ ఖర్చుని రెవెన్యూ ఖర్చు పేరుతో చూపిస్తూ ముందు వచ్చిన బిల్లు ముందు చెల్లించే పద్ధతి కాకుండా తమ అనుయాయుల, కాంట్రాక్టర్ల, అస్మదీ యులకు చెల్లింపులన్నీ చేసేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఎన్నికల ముంగిట జరుగుతున్న ఈ అక్రమ తతంగానికి ఎన్నికల కమిషన్ (ఈసీ) మరియు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)లు అడ్డుకట్ట వేయాలన్నారు. జనవరిలో 10,368 కోట్లు, ఫిబ్రవరిలో దాదాపు తొమ్మిది వేల కోట్లు రెవెన్యూ ఖర్చు పేరుతో ఆదరా బదరాగా చెల్లింపులు చేసేసారని తెలిపారు. మార్చిలో ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవెలప్మెంట్ కార్పరేషన్ ద్వారా ఏడూ వేల కోట్ల రూపాయల బాండ్లు స్టాక్ మార్కెట్ ద్వారా జారీచేయించి, వాటిని ఆ సంస్థను వాడుకోనీయకుండా ఆ డబ్బును ఖజానాకి మళ్ళించుకొన్నారని తెలిపారు. మారి టైం బోర్డు ద్వారా మచిలీపట్నం పోర్టు భూములు తనఖాగా వుంచి దాదాపు రూ.3950 కోట్లు ఖజానాకు మళ్ళించుకొన్నారని చెప్పారు. ఈ రెండు మొత్తాలతోపాటు మార్చి నెలలో వచ్చిన రాష్ట్ర పన్నుల ఆదాయం కలిపి సుమారు 13,000 కోట్ల చెల్లింపులు స్క్రీనింగ్ కమిటీ పరిశీలన లేకుండా తన అనుయాయులకు చెల్లింపులు చేశారని తెలిపారు.

ఇప్పుడు మళ్ళీ ఏపీఎండీసీ నుంచి రెండో వాయిదా సొమ్ము కింద మే మాసంలో మరో ఏడు వేల కోట్లు తీసుకొంటున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అయితే ఈ లెక్కలేవీ సామాన్య ప్రజానీకానికి కాదు కదా, ఆర్థిక వేత్తలకు కూడా పూర్తిగా తెలిసే అవకాశం లేదన్నారు. కాగ్ లో రెండు నెలల తర్వాతే ప్రచురణకు ప్రభుత్వం ఇస్తోంది. ఈ రెండు నెలల రెవెన్యూ ఖర్చు వివరాలు ఏ నెలకు ఆ నెల అయిపోగానే ప్రజలకు ఇవ్వాల్సిన అవసరం వుందన్నారు. అంతే కాకుండా, మొత్తం రెవెన్యూ ఖర్చులన్నీ ఒకే పద్దు కింద చూపించకుండా వివరంగా బ్రేక్ అప్ ఇవ్వాల్సిన అవసరం వుందని, దాని ద్వారానే నిధులు దుర్వినియోగం అయ్యాయా లేవా అనేది ఈ లోపే తెలుస్తుందని అన్నారు. అలా కాకుండా సాధారణ పద్ధతుల్లో రెండు నెలల తర్వాత కాగ్ ఈ నివేదికలను ప్రచురిస్తే ఉపయోగం లేదని, అప్పటికి ఎన్నికలు కూడా అయిపోతాయని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న ఖర్చుల వివరానలు ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ఈసీపైన ఉందని విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## వైసీపీ పని అయిపోయింది: ధారునాయక్

**పార్టీలోకి చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు**



పల్నాడు (చైతన్యరథం): వైసీపీ పని అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఇంటికి వెళ్లిపోవడం ఖాయమని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. రోజు రోజుకు వైసీపీ పట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిపోతుందని కాబట్టే ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని అన్నారు. గురువారం వెల్దుర్తి మండలం, రామచంద్రాపురం తండాకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి ధారునాయక్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన... ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు టీడీపీ మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి, కుర్రిశివారెడ్డి, వజ్రం నాయక్, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే నెక్లెస్ రోడ్డు పనులు పూర్తి చేస్తా

**- వెల్లడిరచిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ**



నెల్లూరు చైతన్యరథం: నెల్లూరు మూలాపేటలోని శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డును.. మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత రూప్‌కుమార్ యాదవ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు హైదరాబాద్ తరహాలో ట్యాంక్ బండ్ నిర్మించాలని తలంచి ఆ మేరకు ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో ఫస్ట్ ఫేజ్ కింద నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డుకు శ్రీకారం చుట్టామన్నారు. ఆ మేరకు పనులు కూడా పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసేలోపు ఎన్నికలు రావడంతో టీడీపీ ప్రభుత్వం మారిందన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ నెక్లెస్ రోడ్డు విషయాన్ని పూర్తిగా గాలికి వదిలేసి నెల్లూరు ప్రజలకి ఆహ్లాదాన్ని దూరం చేసిందని మండిపడ్డారు. ఈ పనులు ఎక్కడ పూర్తి చేస్తే టీడీపీకి మంచి పేరు వస్తుందోనని అసలు ఆ విషయాన్ని మరుగన పెట్టారని ఆగ్రహించారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తే ఆగిపోయిన పనులను పూర్తి చేసి నెక్లెస్ రోడ్డును నెల్లూరుకే తలమానికంగా తీర్చిదిద్దుతానని నారాయణ హామీ ఇచ్చారు.

## చంద్రబాబు పర్యటనను ప్రజలు విజయవంతం చెయ్యండి: కొండ్రు



రాజాం చైతన్యరథం: రాజాం మండలం శ్యాంపురం తెదేపా క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెదేపా రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ గురువారం నాడు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 15న రాజాంలో మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రోడ్ షోను జయప్రధం చెయ్యాలని నాయకులకు కార్యకర్తలకు నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండ్రు మాట్లాడుతూ.. చంద్రబాబు రోడ్ షో సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, నిరుద్యోగులు ప్రజలు వేల సంఖ్యలో తరలని పిలుపునిచ్చారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సభ ఉత్తరాంధ్రాకు గుర్తింపు తెచ్చే విధంగా జయప్రదం చేయాలన్నారు.వైసీపీ పాలనలో నయవంచనకు గురయిన రాష్ట్ర ప్రజలు ఈ సభతో దద్దరిల్లాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై ఘాటుగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారుచేశారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు.రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభ పరిస్థితిలోకి నెట్టి అప్పుల ఊబిలోకి నెట్టరన్నారు. ఏపికి 30వేలకు పైగా భారీ పరిశ్రమలు అని చెప్పి ఉన్నపరిశ్రమలను నిలబెట్టుకోలేక పొయారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పుడే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఖాకీ కార్యకర్తలు!

[illegible]

అధికారంలో ఉండేందుకు అన్ని వ్యవస్థలనూ అస్త్రాలుగా చేసుకుంటున్న పాలకపక్షం అనైతిక చర్యలను ఈసీ అడ్డుకోకపోతే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసమైనట్లే. చరిత్రలో మాయని మచ్చగా మిగులుతుంది.

## మాటకు మాట



ఏనాడూ ఎలా ఉన్నావనిగానీ, బాధపడుతుంటే ఓదార్పుగానీ ఫోన్ చేయలేదు: ముద్రగడ



[illegible]

వాసు: 20 సీట్లతో పవన్ ముఖ్యమంత్రి ఎలా అవుతాడు?

[illegible]

వాసు: పవన్ వల్ల యువత నష్టపోతున్నారు.

[illegible]

# నీచ నికృష్ట రాజకీయం..

# దిగజారుడు జగన్!

[illegible]

పాలకుడికి ప్రజాక్షేమం ప్రధానం. కామం, క్రోధం, [illegible]

రాష్ట్రానికి తాను ఏం చేశానో చెప్పుకోవాలి. అర్థంలేని ఆరోపణలతో చంద్రబాబుపై విమర్శలు గుప్పించడానికే కాలాన్ని వెచ్చిస్తున్నారు. విపక్ష నేతపై విమర్శలు గుప్పిస్తేనే ఓట్లు పడతాయన్న పిచ్చి భ్రమలో -జగన్ తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రినని, రాజ్యాంగ వ్యవస్థలకు జవాబుదారీగా వ్యవహరించాలన్న విషయం మరచి గలీజ భాష వాడటం దారుణం. హేయం! సిద్ధం సభల్లో చంద్రబాబును అరుంధతి సినిమాలో కామవాంఛతో రగిలిపోయే పశుపతి పాత్రతో పోల్చడం,వదల రక్తం పీల్చేందుకు ముఖ్యమంత్రి కుర్చీని చూసి నేను వదల బొమ్మాళి అంటూ కేకలు పెడుతున్నాడంటూ రోత ప్రయోగాలకు ప్రజలు విస్తుపోతున్నారు.

-నీరుకొండ ప్రసాద్

[illegible]

## అధికారంలోకి రాగానే
# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**– నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో బీటెక్ రవి**



**పులివెందుల (చైతన్యరథం):** ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివెందుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్ రవి) ప్రజలకు తెలియజేశారు. పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా... తొండూరు మండలంలోని తొండూరు, లింగాల మండలంలోని గుణకనపల్లె, వేముల మండలంలోని పెర్నపాడు, పెండ్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలతో, టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న భుపేష్‌రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల ఇన్‌ఛార్జ్‌లు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి దెబ్బ మీద దెబ్బ

**- టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు**

మంత్రాలయం (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది, వైసీపీ పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఇప్పటికే వందలాది మంది ద్వితీయ స్థాయి నాయకులు వైసీపీని వీడి టీడీపీ లో చేరారని, గురువారం టీడీపీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి సాక్షిగా ఈ రాఘవేంద్రుడు మంత్రాలయంను పూర్తిగా అభివృద్ధి చేస్తాడని నమ్మకంతోనే తాము వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం విధానాలు నచ్చక బాలనాగిరెడ్డి చేసే అక్రమాలు అదుపు లేకుండా పోయింది అంటూ టీడీపీలోకి వచ్చిన కార్యకర్తలు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించి తీరుతామని అన్నారు.



## అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**- సంక్షేమం అనే పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి**

**- పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



పెనుకొండ (చైతన్యరథం): అవినీతి, అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే సంకల్పంతో జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పని చేస్తున్నారని పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మేజర్ పంచాయతీ పరిధిలో కసిరెడ్డిపల్లి, కసిరెడ్డిపల్లి కాలనీ, తిప్పరాజుపల్లి గ్రామలలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు సవితమ్మ వివరించారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ.. ఎన్నికల సమరంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా పని చేస్తుండగా.. కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అవినీతి, అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే సంకల్పంతో జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పని చేస్తున్నారు.సంపద ఎలా సృష్టించాలన్నది. చంద్రబాబుకు బాగా తెలుసు ,ఐదేళ్లలో ముస్లింలపై ఎన్ని దాడులు జరిగాయో ఒక్కసారి గుర్తించండి. సంక్షేమం అన్న పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి అని.. ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి చంద్రబాబు వరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని సవితమ్మ అన్నారు. వైసీపీ ప్రభుత్వం లాగా చెప్పింది ఒకటి.. చేసేది ఇంకొకటి ఉండదన్నారు. వైసీపీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మవద్దని సవితమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ,బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్మార్గపుపాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : బి.కె పార్థసారధి

**- ఓడీసీ మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం**



పుట్టపర్తి (చైతన్యరథం):రాష్ట్రాన్ని దుర్మార్గపుపాలన నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని బికె. పార్థసారథి అన్నారు. నియోజకవర్గం ఓడీసీ మండల కేంద్రంలో తెలుగుదేశం పారీ నాయకులు కార్యకర్తలతో సమావేశంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను అశీర్వదించండి అదరించండి, మీకు కష్టనష్టాల్లో తోడుంటాను ఏ సమస్య వచ్చినా మీ వెన్నంటి నడుస్తాను, గతంలో నన్ను ఆదరించారు, అభిమానించారు అలాగే వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా నాకు, శాసనసభ అభ్యర్థిగా సింధూర రెడ్డికి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకొని రాష్ట్రాన్ని దుర్మార్గపుపాలన నుండి కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని ఈ సైకో జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ




**- ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడ్డ వారిని మర్చిపోము**

**- వైసీపీ పని అయిపోయింది... మనం అధికారంలోకి వస్తున్నాం**

**- వెల్లడించిన పరిటాల సునీత**

**ధర్మవరం (చైతన్యరథం):** ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీల ద్రోహి పార్టీగా మిగిలిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పర్వతదేవరపల్లి, ముక్తాపురం, మామిళ్లపల్లి గ్రామాల్లో సునీత ప్రచారం నిర్వహించగా.. ముక్తాపురం గ్రామంలో జయహో బీసీ సభ నిర్వహించారు. గ్రామానికి వచ్చిన సునీతకు జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ.. తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎక్కడికక్కడ గ్రామాల్లో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు అలాగే ఈ ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ఒకసారి తెలుసుకోవాలన్నారు. మీ సమస్యలను పట్టించుకునే తీరిక నాయకులకు లేదన్నారు. మరోవైపు ముక్తాపురంలో నిర్వహించిన జయహో బీసీ సభలో సునీత మాట్లాడుతూ.. బీసీలకు అత్యధిక ప్రాధాన్యమించింది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. వైసీపీలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్ లను డైరెక్టర్లను నియమించారని కానీ వారికి ఒక్క రుణం కూడా ఇప్పించే అధికారం ఇవ్వలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు ?4,000 పింఛన్ అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా చంద్రబాబు బీసీ డిక్లరేషన్ కూడా ప్రకటించారని తెలిపారు...

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలపై దాడులు పెరిగిపోయాయని.. అనేకమంది బీసీలపై కేసులు పెట్టించిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఏం న్యాయం జరిగిందన్నది ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో.. వైసిపి పై బీసీలు ఎంత ఆగ్రహంగా ఉన్నారన్నది వచ్చే ఎన్నికల్లో చూస్తారన్నారు. మరోవైపు ఈ ఐదేళ్లపాటు పార్టీ కోసం ఎవరైతే కష్టపడ్డారో వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని పరిటాల సునీత స్పష్టం చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కేసులు ఎదురవుతున్న పార్టీ కోసం చాలామంది నాయకులు నిలబడ్డారని వారికి ఎప్పటికీ మేము అండగా ఉంటామన్నారు.

**తెలుగుదేశంలో పార్టీలోకి కొనసాగుతున్న వలసలు**

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా రామగిరి మండల కేంద్రానికి చెందిన పూజారి నల్లప్ప, అత్మకూరు మండలం పంపనూరు తాండా నివాసి దేశే నాయక్ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామం నుంచి 8కుటుంబాలు, కనగానపల్లి మండలం, తగరకుంట గ్రామానికి మరికొందరు నాయకులు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్మి వచ్చిన మీకు కచ్చితంగా తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ వచ్చే దిశగా పని చేయాలని సూచించారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వారు ఎవరైనా సరే రావచ్చుని.. ఎవరికీ భయపడాల్సిన పని లేదని సునీత అన్నారు.

పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి... ఇటుకలపల్లి గ్రామం నుంచి అన్నగిరి మల్లేష్, అన్నగిరి ఆంజనేయులు, ఏ.చంద్రశేఖర్, ఏ.లలిత, ఏ.శివయ్య, ఏ.మల్లికార్జున, బి.రాజు, కే. శంకర్, కనగానపల్లి మండలం తగరకుంటకు చెందిన గంగాధర్, డీలర్ నాగేష్ తదితరులు ఉన్నారు.

## పెద్దముడియంలో కార్యకర్తల సమావేశం

**జమ్మలమడుగు (చైతన్యరథం):** మున్సిపాలిటీ పరిధిలోని కోవెలకుంట్ల రోడ్డులో ఉన్న శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన పెద్దముడియం మండలం తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తల సమావేశమునకు కడప తెలుగుదేశం పార్టీ (ఎన్డీయే కూటమి) పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెపి అసెంబ్లీ అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలి . ఈ సైకో జగన్ ప్రభుత్వం ను గద్దె దించే సమయం అసన్నమైనది మే 13 వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి పార్లమెంట్ అభ్యర్థిగా తనను కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి అసెంబ్లీ అభ్యర్థిగా బాబాయ్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# సర్వ మానవ సమానత్వానికి, దాతృత్వానికి రంజాన్ ప్రతీక

**– రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** సర్వ మానవ సమానత్వానికి, దాతృత్వానికి రంజాన్ పండుగ ప్రతీక అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని లబ్బీపేటలో ఉన్న లబాబిన్ మసీదులో జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. లబ్బీపేటలోని పలువురు ముస్లిం పెద్దలను వారి ఇంటికి వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, వారు అందించిన సేమియాను స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని తప్పకుండా రంజాన్ మాసంలో చదవడం లేదా వినడం ద్వారా ముస్లిం సోదరులు ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకుంటారన్నారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని వారి కోసం మానవత్వంతో విధిగా ముస్లింలు తన సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించి తోటి వారికి దాన ధర్మాలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ విధంగా చేయడంతో దానగుణం, భక్తి భావన పెరుగుతాయన్నారు. తోటి వారికి సహాయం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. రంజాన్ సందర్భంగా లబ్బీపేటలోని ముస్లీం పెద్ద, ప్రముఖ పారిశ్రామిక వేత్త బుల్డోజర్ సలాంమ్ను కలిసి ఆయన మద్దతు కొరగా మీలాంటి మంచి నాయకులు ప్రస్తుత రాజకీయాల్లో చాలా అవసరమని, మీ లాంటి వారిని



గెలిపించి కాపాడుకోవాల్సిన బాధ్యత తమలాంటివారిపై ఉందని తెలిపారు అలాగే అనంతరం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఫిరోజ్ ఇంటిలో జరిగిన రంజాన్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. ఎస్.ఫిరోజ్ కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు అందించిన కీర్ను స్వీకరించారు. అలాగే ముస్లీం పెద్ద షేక్. హుస్సేన్, కలామ్ల ఇంటికి వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమాల్లో భాగం సాయిప్రసాద్, ఖలీల్ అప్సర్, జహీర్, ఆసిఫ్, ఘపూర్, ఇంతియాజ్, హబీబుల్లా తదితరులు ఉన్నారు.

# చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఎన్నికల ప్రచారం

**చీరాల (చైతన్యరథం) :** చీరాలలో టీడీపీ కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం చీరాల నియోజకవర్గం మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ నందు వినాయకుడి గుడి వద్ద పూజా కార్యక్రమాలతో ప్రారంభమై... క్లాత్ మార్కెట్లో ప్రచారాన్ని నిర్వహించారు. క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ వేముల శేఖర్, సెక్రటరీ తాతా కుమారస్వామి స్వాగతం పలికారు. తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో చీరాలను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలన పోవాలంటే జగన్ దిగిపోవాలని, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక దార్శనికుడు పూలే



**- రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**

**గన్నవరం (చైతన్యరథం):** సమ సమాజ స్థాపనకు విద్య వ్యాప్తికి మహిళా సాధికారతకు తన జీవితం అంకితం చేసిన తొలి సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ఉదయం కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో రంగన్నగుడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్.ఆర్.డి.ఎస్) అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... కుల,లింగ వివక్ష లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని నమ్మిన వ్యక్తి పూలే అని చెప్పారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మరింత ఎదగడమే పూలేకు నిజమైన నివాళి అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలు చేసిన గొప్ప ఆచరణ వాది అని అన్నారు. పూలేను ఆదర్శంగా తీసుకొని గత తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బి సీ లకు స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు, రాష్ట్రంలో ఉన్న 16 యూనివర్సిటీలో 9 యూనివర్సిటీ లకు వీసి లుగా బి సి లను నియమించటం, బలహీన వర్గాలకు చెందిన యనమల రామకృష్ణుడును స్పీకర్ గా, దేవేంద్ర గౌడ్ ను హెూంశాఖ మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారిగా బలహీన వర్గాలకు చెందిన కాగిత వెంకట్రావును, పుట్టా సుధాకర్ యాదవ్ ను, చదలవాడ కృష్ణ మూర్తిని టీటీడీ చైర్మన్లుగా ప్రస్తుతం బలహీన వర్గాలకు చెందిన కింజరాపు అచ్చం నాయుడుని రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షునిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండ నియోజకవర్గం,నూజెండ్ల మండలం,ములకలూరు గ్రామం నుండి అధికార వై.సి.పి పార్టీని వీడి టీడీపీలోకి 10 కుటుంబాలు చేరారు. వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గడప గర్జిస్తోంది.. మా ఓటు కూటమికేనని



**- జగన్ రెడ్డి పాలనలో సామాన్యుల జీవితాలు చితికిపోయాయి**

**- ప్రతి ఒక్కరి అభివృద్ధి కూటమితోనే సాధ్యమన్న వర్ల కుమార్ రాజా**

**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్రంలోని ఏ గడపకెళ్ళినా.. ఏ తలుపు తట్టినా.. ఏ గొంతుకను అడిగినా మా ఓటు కూటమికేనని నినదిస్తోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుంటామని గర్జించి చెబుతోందని పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పల్లెబాట పేరుతో చేపట్టిన పాదయాత్రలో ప్రజల సమస్యలు, గ్రామాల అవస్థలు దగ్గరుండి చూశాను. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించి బాధ్యత తీసుకుంటా. నియోజకవర్గంలో యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వంతో పోరాడుతా. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో దగా పడ్డ నియోజకవర్గాన్ని, ప్రజానీకాన్ని అభివృద్ధి బాటలో నడిపించి తీరుతా. జగన్ రెడ్డి అప్పులు చేసి బటన్ నొక్కుతున్నానంటూ పది రూపాయలు ఇచ్చి 100 లాక్కుంటున్నాడు. కానీ సంపద సృష్టించడం తెలిసిన చంద్రబాబుతో కలిసి రాష్ట్రంలో నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను. జగన్ రెడ్డి ముఠా దోపిడీ కోసం అర్రులు చాచి దోచుకుంది. చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసు. దాన్ని ప్రజలకు పంచడం తెలుసు. ఈ నియోజకవర్గంలోనే పుట్టా ఇక్కడే పెరిగా ఈ మట్టిపై నిలబడి మాటిస్తున్నా ప్రగతి పథం పుస్తకంలోని ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, మండల కార్యదర్శి లుక్కా రేణుకా రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అనిల్, రాష్ట్ర నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఎస్ నాగేశ్వరరావు నాయక్,పాముల ప్రకాష్ రావు, గోపాలకృష్ణ,జొన్నల ప్రసాద్ రెడ్డి,కల్లం తరుణ రెడ్డి,షేక్ చిన్నబాబు,నాగిరెడ్డి,మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ నిధితో మహిళలకు ఎంతో మేలు

**- ముక్కొల్లు ఇంటింట ప్రచారంలోజ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత**

**జగ్గంపేట (చైతన్యరథం) :** కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో గురువారం జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను మహిళలను అన్ని వర్గాల వారిని కలుస్తూ తెలుగు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ టిడిపి, జనసేన ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలందరికీ ఎంతో మేలని 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 59 సంవత్సరాలు వచ్చేవరకు



నెలకు 1500 రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 18 సంవత్సరాల లోపు ఉన్న చదువుకున్న పిల్లలకు తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి అందించడం జరుగుతున్నాయి ఆమె తెలిపారు. 60 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి పెన్షన్ 4000 రూపాయలు ప్రతినెల 1వ తేదీన మీ ఇంటికి తెచ్చి అందిస్తారని అన్నారు.ఈ విధంగా అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా టిడిపి జనసేన మేనిఫెస్టో ఉందని ఆమె అన్నారు. నెహ్రూను నెగ్గించుకుంటే జగ్గంపేట నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోయే అభివృద్ధి కార్యక్రమాలు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వీటితోపాటుగా అన్నదాత పథకం, యువగళంతో నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలను ప్రజలకు వివరించారు.

# కూటమి ప్రత్యేక డిక్లరేషన్, ఉపప్రణాళికతో బీసీల జీవితాల్లో కొత్త వెలుగులు

**– మురికిపూడిలో జయహో బీసీ సదస్సులో పాల్గొన్న ప్రత్తిపాటి, లావు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** కూటమి ప్రకటించిన రూ.లక్షన్నర కోట్ల ఉపప్రణాళిక, ప్రత్యేక డిక్లరేషన్‌తో రాష్ట్రంలో బీసీల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఆ విషయాలన్ని రాష్ట్రంలోని బీసీలందరికీ వివరించి, వారిని ఏకం చేయడానికే తమ ప్రయత్నాలని స్పష్టం చేశారాయన. గురువారం చిలకలూరిపేట మండలం మురికిపూడిలో నిర్వహించిన జయహో బీసీ సదస్సులో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగం ఉండి అవకాశాల్లో సగం కోసం చూస్తోన్న బీసీలందరినీ ఏకం చేసేందుకే జయహో బీసీ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదట్నుంచీ వారి మద్దతు తెలుగుదేశం పార్టీకే ఉందని అయితే గత ఎన్నికల్లో 3-5 శాతం మంది పక్కకు వెళ్లారని.. వారిని కూడా కూడగట్టడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు ప్రత్తిపాటి. బీసీలందరూ ఏకం కావాలి. జగన్‌రెడ్డి లాంటి నియంతను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పట్టిన జగన్ శనిని వదిలించుకోవడానికి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి తరపున ప్రకటించిన ఉపప్రణాళికతో పాటు ప్రత్యేక డిక్లరేషన్‌తో బీసీలకు అనేకవిధాలుగా మేలు జరగనుం దని తెలిపారు. వారి రక్షణకు ప్రత్యేకచట్టం, 50 ఏళ్లకే పింఛను, ఉపప్రణాళికతో వారి అభివృద్ధికి ఏటా రూ.30 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్ల వ్యయం, సబ్ ప్లాన్ నిధులను వారి కోసమే వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు, పవన్ ఉమ్మడిగా ప్రకటిం చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేతి వృత్తిదారులకు పరికరాలు, రాయి తీ రుణాలు అందిస్తామన్నారు. అలానే స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ల పునరుద్ధరణ చేస్తామని వారి విషయంలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పులన్నింటినీ సరిదిద్దుతామన్నారు ప్రత్తిపాటి. వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 34% నుంచి 24 %కి తగ్గించడం వల్ల 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధ పదవులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల కోస ఉద్దేశించిన పథకాలన్నీ అమలు కావాలంటే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావాల్సిందేనన్నారు ప్రత్తిపాటి. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్రంలో ఉన్న 140 వరకు బీసీ ఉపకులాలకు జగన్ అయిదేళ్ల పాలనలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఒకరిద్దరికీ పదవులు ఇచ్చి వారందరికీ సామాజికన్యాయం చేసినట్లు జగన్ ప్రచారం చేసుకుంటున్నారని వాపోయారు. బీసీలకు సంబంధించిన 30కి పైగా, ఎస్సీలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు లావు. ఉపప్రణాళిక ఆగిపోయింది. రుణాలు ఇవ్వడం లేదు.. విదేశీ విద్య కూడా ఆగిపోయిందని ఎంతోమంది ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. ఆ కష్టాలు తీరి మంచిరోజులు రావాలంటే కూటమికి ఘన విజయం అందించాలని కోరారు.

## టీడీపీ ఏజెంట్లపై అక్రమ కేసులు బనాయింపు

- బూత్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లుగా కూర్చొనే అవకాశం లేకుండా కేసుల నమోదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టీడీపీ నేతల ఫిర్యాదు



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ అభ్యర్థుల తరుపున వచ్చే ఎన్నికల్లో బూత్ ఏజెంట్లుగా, కౌంటింగ్ ఏజెంట్లుగా కూర్చొనే అవకాశం లేకుండా టీడీపీ కార్యకర్తలపై ప్రస్తుత ప్రభుత్వం తప్పుడు, పాత కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తోందని, దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ నేతలకు కొంత మంది పోలీసులు ఊడిగం చేస్తున్నా రని మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి నేరం చేయకపోయినా గత ఎన్నికల్లో పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లుగా పని చేసిన నాయకులను, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే నాయ కులను, కార్యకర్తలను గుర్తించి వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతున్నారు. ఏజెంట్లుగా ఉండేవారిపై ఎలాంటి కేసు నమోదైనా పోలీసువారి వెరిఫికేషన్‌లో వారిని అనర్హులుగా ప్రక టించేందుకు కుట్ర పన్నుతున్నారు. కేసులను సాకుగా చూపి ఎన్నిక ల్లో టీడీపీ అభ్యర్థుల తరపున పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల నియామ కాన్ని అడ్డుకోకూడదనే ఎన్నికల నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించు కోవడం లేదు. కాబట్టి ఈ వ్యవహారంలో ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని వారు పేర్కొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- నియోజకవర్గ తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్
- కొండపల్లిలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**మైలవరం (చైతన్య రథం):** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ రంజాన్ పర్వ దినాన్ని అందరూ సంతోషంగా జరుపు కోవాలని మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

కొండపల్లిలో కొండపై ఈడ్‌గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా వారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వారిని ప్రత్యేకంగా కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బి కాలనీలోని మసీదులో నమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు కృష్ణప్రసాదుకి ఆత్మీయ స్వాగతం పలికారు. మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..ముస్లిం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదరభావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహమ్మద్ ప్రవక్త చెప్పిన విధంగా నడచుకోవాలన్నారు. అల్లాహ్ దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## నూజివీడు అభివృద్ధికి కొలుసు పార్థసారథి సేవలు అవసరం

- టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు
- కొలుసు పార్థసారథికి అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందజేసిన "ఆళ్ళ"



**నూజివీడు (చైతన్యరథం):** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి మాజీ మంత్రి నూజివీడు అసెంబ్లీ టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సేవలు అవసరమని సీనియర్ టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయస్వామి వారి ఆలయంలో రాబోయే శాసనసభ ఎన్నికలలో నూజివీడు నియోజకవర్గం నుంచి ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి ఘనవిజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గురువారం సాయంత్రం నూజివీడులోనీ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కొలుసు పార్థసారధిని ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసి అభయాంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందజేసి దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో జలవనరుల రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసినదని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జలవనుల రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేసి 67 ప్రాజెక్టులు చేపట్టి 23 ప్రాజెక్టులు పూర్తి చేసి,32 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం గడచిన ఈ ఐదు సంవత్సరాలలో రూ.32 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరం కూడా స్థిరీకరించకుండా జల వనరుల రంగాన్ని నిర్వీర్యం చేసినదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు(మునునూరు), ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్టినేని వెంకట శివరామ కృష్ణారావు,నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, సోషల్ మీడియా ప్రతినిధి పర్వతనేని రాజేంద్ర కుమార్,కృష్ణా జిల్లా రైతు నాయకులు నర్రా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్

- టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఇందిరాగాంధీ స్టేడియంలో రంజాన్ పర్వదిన ప్రార్థనలు
- ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న శివనాథ్

**విజయవాడ (చైతన్యరథం) :** ముస్లిం సోదరులందరూ అల్లాకు దగ్గరయ్యే మాసం రంజాన్ పండుగ. రంజాన్ మాసంలో నెల రోజులపాటు చేసే ఉపవాస దీక్షల వల్ల క్రమశిక్షణ తో పాటు దైవభక్తి పరిఢవిల్లుతోందని బిజెపి, జనసేన బలపరిచిన పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ స్టేడియంలో ముస్లిం ఈద్గా కమిటీ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనాథ్ ముస్లిం సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయటంతో పాటు, ముస్లిం సోదరుల ఇంట సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అన్నారు.అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ప్రజలందరి పై వుండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా, టిడిపి ముస్లిం నాయకులు ఇర్ఫాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న వేమిరెడ్డి



**ఉదయగిరి (చైతన్యరథం):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి బారాషహీద్ దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్దలు దివ్య ఖురాన్ సూత్రాలను ఆలపించారు. రంజాన్ పండుగ సందేశాన్ని వినిపించారు. ఈ పండుగ ప్రార్థనలో పాల్గొనటం, పవిత్ర దువాను పొందటం ఆనందంగా ఉందని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

## 196వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట (చైతన్యరథం):** సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి మండపేట పెద్దకాలువ వంతెన వద్దకు చేరుకుని వంతెన వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కరాచి సెంటర్ లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మనుషులంతా అన్ని రంగాలలో సమానత్వంతో జీవించాలని ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారబోసిన గొప్ప భారతీయ సామాజిక తత్వవేత్త అని కొనియాడారు.

ఈ దేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం, పోరాడని ఆయన తెలిపారు. స్త్రీలకు విద్య నిషేధమని ప్రవచించిన సంస్కృతిని తిరస్కరించి మహిళలకు అండగా నిలిచాడని ఆయన అన్నారు. కుల, మత, వర్గ, లింగ వివక్షకు వ్యతిరేకంగా దళిత గిరిజన బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జ్యోతిరావు పూలే దాదాపు రెండు వందల సంవత్సరాల కిందటే కార్యాచరణ చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, కోటిపల్లి సాయిరాం, జనసేన నాయకులు నామాల చంద్రరావు, టీడీపీ నాయకులు మల్లిపూడి గణేష్, మందపల్లి దొరబాబు, వల్లూరి ఇందిరా రాణి, ధూలి జయరాజు, కుక్కల రామారావు, గడి రాంబాబు, టేకి వెంకటేష్, జొన్నపల్లి సూర్యారావు, బొడ్డు రామకృష్ణ, యరగతపు బాబ్జి, గుండు తాతరాజు, గుత్తుల సత్తిబాబు, పొడగట్లపల్లి వెంకటరమణ, కడియాల గోవిందు, బొడ్డపాటి మంగరాజు పాల్గొన్నారు.

# సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడండి

- ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి
- సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం



**విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించండి రాష్ట్రాన్ని సైకో నుంచి కాపాడండి అని టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 64 డివిజన్ కండ్రిక మెయిన్ రోడ్డు నుంచి టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోచుకోవడమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగిందన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, రూ.100 ఇచ్చి మరో చేత్తో రూ.1000 కొట్టేస్తున్నారని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని, రాష్ట్రంలోని వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని పరుచూరి ప్రసాద్ మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతో సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సూరవరపు నాగరాజు, 64 డివిజన్ ఇన్‌ఛార్జ్ పలగాని శివ, సెంట్రల్ మహిళా నాయకురాలు శివ పార్వతి, సెంట్రల్ మహిళా ఉపాధ్యక్షురాలు ఇప్పిలి నాగమణి, సెంట్రల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కుంభ రమణ బాబు, జనసేన విజయవాడ నగర ప్రతినిధి రాము, జనసేన నాయకులు బన్నీ బలుగు ప్రసాదు, సీనియర్ నాయకులు గొర్లి కోటేశ్వర, కంకణాల బాబు, నాగయ్య, చికెన్ షాప్ దుర్గారావు, పుణ్యవతి, అర్చన, శ్రీను, ప్రసాదు, నగేష్ గౌడ్, పెయింటర్ నరసింహారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మంచి పాలన చంద్రబాబునాయుడుతోనే సాధ్యం!

- టీడీపీ వచ్చాక వాలెంటీర్లకు మంచి భవిష్యత్తు
- 12వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** రాష్ట్రానికి మంచి పాలన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ అయ్యప్ప నగర్ పుట్టరోడ్డులో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంలో నుంచే వలంటీర్లకు నెలకు రూ.5 వేలు జగన్ ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ తోపాటు ఉన్నత చదువులు చదివిన వారు వాలంటీర్లుగా చేస్తున్నారని వారి శ్రమను వైఎస్ జగన్ మోహన్రెడ్డి దోపిడి చేస్తున్నాడని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటుగా వారికి గౌరవప్రదమైన స్థానం కల్పిస్తారని చెప్పారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లకు నెలకు రూ.10 వేలు జీతం ఇస్తారన్నారు. జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాల అమలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని చెప్పారు. రూ.200 ఉన్న పించను చంద్రబాబునాయుడు రూ.2 వేలు చేశాడని, చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఫించను నెలకు రూ.4 వేలు ఇస్తారని చెప్పారు. వలంటీర్లు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా టీడీపీ అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్ళి వివరించాలన్నారు. టీడీపీ అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించిన వలంటీర్లను గుర్తించి వారిక్ ప్రోత్సహకాలు అందచేస్తామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18000లు అందచేస్తామని చెప్పారు. ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయడమే కాకుండా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000లు, కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఇస్తామని చెప్పారు. ఇంటింటికి ఉచిత నీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల ప్రతి కుటుంబానికి ఎంతోమేలు జరుగుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే మంచి పాలన సాధ్యమని చెప్పారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాల్సిందిగా గద్దె అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి సాయిబాబు, శాయన బుజ్జి, మాకినేడి నీరజ, మాడల చిన్నతల్లి, చింతా మహేష్, మేదరమెట్ల నారాయణ, అట్లూరి కిషోర్, కామినేని రవి, తుమ్మల శేషుబాబు, వీరమాచినేని రంగారావు, యనమద్ది శ్రీనివాస్, కోగంటి రాంబాబు, రాజేశ్వరి, శివజ్యోతి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకం!



**గుంటూరు (చైతన్యరథం):** మహమ్మద్ ప్రవక్త బోధనలు ఎంతో స్ఫూర్తిదాయకం అని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ వ్యాఖ్యానించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నియోజకవర్గంలోని పాత బస్టాండ్ సెంటర్ లో మొమ్మడెన్ ఈద్గా, ఆంధ్ర ముస్లిం కళాశాల ఈద్గాలో జరిగిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలందరూ అల్లా ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈద్గాలో ఆ అల్లాహ్‌ని ప్రార్థించామని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటు వారికి ఎటువంటి భంగం కలవకుండా చూసుకుంటామని అన్నారు. ప్రజల సమస్యల పోరాటానికి ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు ప్రభుత్వం వల్లే సాధ్యమని, ముస్లింలను గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో మైనారిటీలందరూ గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్, పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్ లను అఖండ మెజారిటీతో గెలిపించి ప్రజలకు సేవ చేసుకునే అదృష్టాన్ని తమకు కల్పించాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ ముజీబ్, సయ్యద్ షబ్బీర్, ఆరిఫ్,గుంటూరు తూర్పు మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



- ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

**నందిగామ (చైతన్యరథం):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, విద్యాభివృద్ధికి కృషి చేసన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని నందిగామ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.పూలే జయంతిని పురస్కరించుకొని నందిగామ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పార్టీ నేతలతో కలసి నివాళులు అర్పించారు.భారతదేశంలో ఈరోజు మనం అనుభవిస్తున్న గౌరవానికి కారణం పూలే అని చెప్పారు. అందుకనే ఆరోజు అంబేద్కర్ కూడా ఆయనను పొగిడారని పేర్కొన్నారు అటువంటి మహాత్ముడు పూలే అని కొనియాడారు.పూలే ఆశయాలను మనం ముందుకు తీసుకెళ్లాలని.. మనలో ప్రతి ఒక్కరు కూడా సాటి మనిషికి సాయం చెయ్యాలని పిలుపునిచ్చారు. సమాజానికి కొంచమైనా మంచిచేస్తూ బ్రతికితే మన జీవితానికి ఒక అర్థం ఉంటుందని తెలిపారు. మహిళలు స్వతంత్రంగా జీవిస్తున్నారంటే ఆరోజు ఆ మహానుభావుడు చేసిన కృషి అని కొనియాడారు.

## జ్యోతిరావ్ పూలే జీవితం ఆదర్శనీయం

- నివాళి అర్పించిన వేమిరెడ్డి దంపతులు, శ్రీధర్‌రెడ్డి, నారాయణ, అబ్దుల్ అజీజ్
- సంఘ సంస్కర్త పూలే భావితరాలకు మార్గదర్శకులన్న నేతలు



**నెల్లూరు (చైతన్యరథం):** బడుగు బలహీన, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి శ్రీ మహాత్మా జ్యోతిరావు ఫులే జయంతి సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నివాళులు అర్పించారు. నెల్లూరులోని వి.పి.ఆర్ క్యాంప్ ఆఫీస్‌లో జ్యోతిరావ్ ఫులే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావ్ ఫులే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఫులే జీవితం భావితరాలకు మార్గదర్శకమని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.